

18 వ వసంతంలోకి


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





ఆదివారం 23 ఫిబ్రవరి 2025 పేజీలు 12


## మధురానగర్‌లో

# "కుక్కలు బాబోయ్ కుక్కలు"

- పత్తాలేని 'డాగ్ స్క్వాడ్'- పట్టించుకోని 'అధికారులు'
- కుక్కలకు ఆపరేషన్ చేస్తే ఇంత బలగం ఎక్కడిది
- ప్రశ్నిస్తున్న జనం



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: ఆ కాలనీలో ఏ వీధిలో చూసినా కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. తరచూ జనాలమీద పడి గాయాలపాలు చేస్తూ తమ ప్రతాపం చూపిస్తున్నాయి. బాధితులు, కాలనీ వాసులు, సంక్షేమ సమితి వారు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా సమస్యను అరికట్టడానికి అధికారుల్లో ఏమాత్రం చలనం లేకపోవడం విడ్డూరం. వివరాలలోకి వెళితే...వెంగళరావునగర్

మిగతా 2లో

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే లక్ష్యం

**విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తనవంతు సహకారం అందిస్తున్న టాటా సంస్థకు అభివందనాలు : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే లక్ష్యంగా టాటా సంస్థ అద్భుతమైన పాఠశాల భవనాలను నిర్మించి అందించడం ఎంతో అభినందనీయమని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం సుల్తాన్‌బజార్‌లో టాటా సంస్థ ఆధ్వర్యంలో నూతన ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల భవనాన్ని టి.సి.ఎస్. ప్రెసిడెంట్ వి. రాజన్న,క్లస్టర్ హెడ్ శ్రీరంగ్ దావ్లేలతోకల్సి జిల్లా కలెక్టర భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టాటా సంస్థ

మిగతా 2లో

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎమ్మెల్సీ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం బోధన్ నియోజకవర్గంలో నిర్వహించిన సమావేశానికి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, హయత్ నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ కల్లెం నవజీవన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ఉమ్మడి కరీంనగర్-అదిలాబాద్-మెదక్- నిజామాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి డా.అంజిరెడ్డి చిన్నమైల్ కి మొదటి ప్రాధాన్య ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారుఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, రంగారెడ్డి అర్బన్ జిల్లా సెక్రటరీ పవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గ్రేటర్ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు

**జూబ్లీహిల్స్‌లో 25 లక్షల వ్యయంతో సిసి రోడ్డును ప్రారంభించిన నగర మేయర్**



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : గ్రేటర్ అభివృాఎద్ధికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టినట్లు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. శనివారం సాయంత్రం బంజారాహిల్స్ రోడ్డు నంబర్12 వార్డు నంబర్ 93లో గల మజీద్ ఖైప్ నుండి మదీనా హోటల్ వరకు రూ. 25 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు మేయర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... గ్రేటర్ హైదరాబాద్ అభివృాఎద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరించడం జరుగుతుందన్నారు. అందుకు ప్రజలకు అవసర మైన మౌలిక సదుపాయాలకు పెద్ద పీట వేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో మౌలిక సదుపాల కల్పన కోసం ప్రతి జోన్ కు రూ.25 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధులతో సిసి రోడ్లు, డ్రైయినేజీ, స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణాలకు, క్రీడా మైదానాలలో వసతులు కల్పనతో పాటు వివిధ అభివృాఎద్ధి కార్యక్రమాలు చేయనున్నట్లు తెలిపారు. ప్రాధాన్యత పనులను చేపట్టేందుకు అధికారులకు ఆదేశాలు జారీచేసినట్లు వివరించారు. ఈ నిధులు పనులు పూర్తయిన తర్వాత మరో రూ.25 కోట్లు ప్రతి జోన్ కు కేటాయింపు చేసేందుకు కమిషనర్ తో నిర్ణయం తీసుకున్నట్లు మేయర్ పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు జిహెచ్ఎంసి అభివృాఎద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి గార్లకు మేయర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి సి ప్రశాంతి ఈ ఈ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగార్జున మాంటిస్సోరి, ఐఐటి ఒలింపియాడ్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

### ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు






వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురంలోని నాగార్జున మాంటిస్సోరి, ఐఐటి ఒలింపియాడ్ స్కూల్ 34వ వార్షికోత్సవం శనివారం బి.డి. రెడ్డి గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహిచారు., ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన దశవతరాలు, శివాజీ, మహిళా శక్తి, టైం మిషన్, భారతీయ నృత్య రూపాలు వంటి ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. గత రెండేళ్ళ లో పదవ తరగతి పరీక్షలలో జిపిఎ 10 కి 10 పాయింట్లు సాధించిన 35 మంది విద్యార్థులకు పది వేల రూపాయల బహుమతులు, మెమొంటోలను ప్రధానం చే శారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగార్జున విద్యా సంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్‌రెడ్డి మాట్లాడుతూ మార్కుల కోసం జవాబులు బట్టి పట్టించే విధానం కాకుండా విద్యా బోధనలో నాణ్యతా ప్రమాణాలకు తమ విద్యా పంస్థల్లో అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. తమ పాఠశాలకు చెందిన పలువురు పూర్వ విద్యార్థులు జాతీయ స్థాయి పోటీ పరీక్షలలో నెగ్గి ప్రతిష్టాత్మమైన విశ్వ విద్యాలయాల్లో ఐఐటి, మెడిసిన్ సీట్లను సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ చిన్నారుల కోసం తగినంత సమయం కెటాయించాలని ఈ సందర్భంగా విఠల్‌రెడ్డి కోరారు. తమ కుటుంబ విషయాలతో పాటు సమాజం పట్ల చిన్నారులకు అవగాహన కల్పించాలని చిన్నారులను మొబైల్ వంటి పరికరాలకు, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉంచాలని ఆయన సూచించారు. సి.బి.ఎస్ ఈ సిలబస్‌తో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నార్త్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ స్కూల్‌ను మేడ్చల్ కొంపల్లిలో ప్రారంభిస్తున్నట్లు విఠల్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగార్జున విద్యా సంస్థల వైస్ చైర్‌పర్సన్ జి. రజిని విఠల్‌రెడ్డి, సి.ఏ.ఓ ఏ. శేషారావు, అకాడమిక్ డీన్ ఎస్. రాజశేఖర్, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ. లక్ష్మి, శ్రీ విద్య, అధిక సంఖ్యలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మధురానగర్‌లో "కుక్కలు బాబోయ్ కుక్కలు"

**మొదటి పేజి తరువాయి :** డివిజన్‌లో వీధికుక్కల బెడద రోజు రోజుకీ పెరిగిపోతోంది. ముఖ్యంగా డివిజన్ పరిధిలోని మధురానగర్ కాలనీలో ఈ సమస్య మరీ తీవ్రంగా ఉంది. కాలనీలోని ఏ వీధిలో చూసినా గ్రామ సింహాలు గుంపులు గుంపులుగా తిరుగుతూ దారినపోయే వారి పిక్కలందుకుంటున్నాయి. తరచూ ఎవరో ఒకరు కాలనీలో ఈ వీధి కుక్కల బారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారు. దాంతో కాలనీ రోడ్లలో తిరగడానికి జనం జంకుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు కుక్కలను చూసి బెంబేలెత్తుతున్నారు.

**సమస్యను జటిలం చేస్తున్న పంక్తి భోజనాలు...**
నిత్యం సాయంత్రం అయిందంటే చాలు కొందరు కుక్కలకు ఆహారం పట్టుకొచ్చి కాలనీలోని పలు కూడళ్లలో వరుసగా విస్తర్లు వేసి మరీ సహ పంక్తి భోజనాల మాదిరిగా పెడుతున్నారు. దీంతో రోజూ ఆ కూడళ్లలో గుంపులు గుంపులుగా వీధి కుక్కలన్నీ చేరుతున్నాయి. అంతేగాక ఆ దారిన పోయే వారికి తమ పంటి రుచి చూపిస్తున్నాయని కాలనీ వాసులు వాపోతున్నారు. మరోవైపు కాలనీలో చాలా కాలంగా వీధి దీపాలు సరిగా వెలగక రాత్రయిందంటే చాలు చిమ్మ చీకట్లు అలుముకుంటున్నాయి. దీనివల్ల కుక్కలు ఆ చీకట్లో పొంచి ఉండి ఉన్నపలంగా జనాలపై అటాక్ చేస్తున్నాయని బాధితులు పేర్కొంటున్నారు.

**కుక్కలకు మీ ఇంటి వద్దనే భోజనాలు పెట్టండి....సంక్షేమ సమితి వారి విజ్ఞప్తి ..**
ఈ నేపథ్యంలోనే కాలనీ సంక్షేమ సమితి వారు ఈ విషయమై వినూత్నంగా ఓ ఫ్లెక్సీని తయారు చేయించి కాలనీలోని పలు కూడళ్లలలో ఆ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. కుక్కల ప్రేమికులు, కుక్కలకు ఆహారం పెట్టదల్చుకున్న వారు ఇలా పబ్లిక్ రోడ్లమీద కాకుండా మీ ఇండ్ల వద్దనే వాటికి ఆహారం పెట్టుకోండి, తద్వారా కుక్కల బెడద నుండి కొంత వరకు మీరు రక్షణ కల్పించినవారవుతారంటూ ఏర్పాటు చేసిన ఈ ఫ్లెక్సీలు అందరినీ ఆకర్షిస్తున్నాయి.

**పత్తాలేని డాగ్‌స్క్వాడ్...పట్టించుకోని ఆఫీసర్స్...**
కాలనీలో రోజురోజుకీ కుక్కల బెడద పెరిగిపోతున్నా వాటిని పట్టుకొనిపోయే డాగ్‌స్క్వాడ్ వాహనం పత్తాలేకుండా పోయిందని, అధికారులకు కూడా ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా వారికి చీమకుట్టినట్లయినా లేకపోవడం శోచనీయమని కాలనీ వాసులు వాపోతున్నారు. సాధారణంగా మండుటెండల్లో ఈ కుక్కలు మరింత తిక్కతిక్కగా వ్యవహరిస్తూ రెచ్చిపోయి, పిచ్చి వాటిలా ప్రవర్తిస్తాయని వారంటున్నారు.

**కుక్కలకు ఆపరేషన్ చేస్తే ఇంత బలగం ఎక్కడిది...**
మరోవైపు కుక్కలను తరచూ తాము పట్టుకొని వెళ్లి వాటికి ఏబీసీ (యానిమల్ బర్త్ కంట్రోల్) ప్రోగ్రామ్ ద్వారా జనన నియంత్రణ ఆపరేషన్లు చేస్తున్నామని కొందరు అధికారులు, సిబ్బంది పేర్కొంటున్నా అది ఇక్కడి కుక్కల సంఖ్యను చూస్తుంటే నిజమనిపించడం లేదని కాలనీ వాసులంటున్నారు. వాస్తవానికి వాటికి ఆపరేషన్లు చేస్తే ఇంతగా కుక్కలు ఇక్కడ గుంపులు గుంపులుగా ఏ వీధిలో చూసినా ఇష్టారాజ్యంగా ఎలా పుట్టుకొస్తాయని వారు ప్రశ్నిస్తున్నారు. కాలనీలో రోజు రోజుకీ పెరిగిపోతున్న వీధి కుక్కల సమస్య పరిష్కారానికి వీలైనంత త్వరగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కాలనీ వాసులు, కాలనీ సంక్షేమ సమితి వారు కోరుతున్నారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే లక్ష్యం



**మొదటి పేజి తరువాయి :** ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరంలో పాఠశాల భవనాలు నిర్మాణాలు చేపట్టి అందించడం ఎంతో ప్రశంసనీయమన్నారు. ఈ పాఠశాలలోనే మాజీ రాష్ట్రపతి స్వర్గీయ డా. జాకీర్ హుస్సేన్,మాజీ ముఖ్యమంత్రి చెన్నారెడ్డి,టి. ఆంజయ్య,మాజీ ఎం.పి.కేశవరావు, మరెందరో పారిశ్రామికవేత్తలు,వైద్యులు, ఉన్నతాధికారులను అందించిన ఘనత ఈ పాఠశాలకే దక్కడం ఎంతో అభినందనీయమన్నారు. టాటా సంస్థ పాఠశాల నిర్మాణంలో ఏక్కడకూడా రాజీ పడకుండా రెండంతస్తుల్లో పాఠశాల గదులతోనాటు సైన్స్ ల్యాబ్,లైబ్రరీ,బాల,బాలికల డైనింగ్ హాల్స్,కాన్ఫరెన్స్ హాల్,మౌళిక సదుపాయాలు కల్పించి,ఆద్భుతంగా చేపట్టడం ఎంతో సంతోషదాయకమన్నారు. టాటా సంస్థ దేశాన్ని ఐ.టి. పారిశ్రామిక రంగాల్లో ఎంతో సేవలు అందిస్తుందని, యువతకు ఉద్యోగ,ఉపాధి రంగాల్లో ఎన్నో అవకాశాలు కల్పిస్తుందన్నారు. ప్రతి విద్యార్థి దేశ భవిష్యత్తేనని విద్యతోడుంటే జీవితంలో విజయం తథ్యమన్నారు. పట్టుదలతో చదవాలని, ప్రభుత్వం విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధనలతోపాటు వారి ఆరోగ్య పరిక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ పాఠశాలలో చదవిన పూర్వ విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకని ప్రతి విద్యార్థి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం టి.సి.ఎస్. ప్రెసిడెంట్ వి. రాజన్న ప్రసంగిస్తూ సుల్తాన్‌బజార్ బాలికల ఉన్నత పాఠశాల భవన నిర్మాణంలో ఏక్కడకూడా రాజీ పడకుండా నాణ్యతా ప్రమాణాలతో చేపట్టామని, పేద విద్యార్థుల విద్యా వికాసంలో టాటా సంస్థ ముందుంటుందని , ప్రతి విద్యార్థి తమ అనుకున్న లక్ష్యాన్ని చేరుకుని దేశానికి మెరుగైన సేవలు అందించాలన్నారు. ఇక్కడ చదివిన విద్యార్థులకు టి.సి.ఎస్.లో అవకాశాలు పొందాలన్నారు. తదనంతరం టి.సి.ఎస్.ప్రతినిధులతోకల్సి పాఠశాలలోని తరగతి గదులు,సైన్స్ ల్యాబ్, లైబ్రరి, డైనింగ్ హాల్స్ తదితర బ్లాక్‌లను పరిశీలించారు. తదుపరి టి.సి.ఎస ప్రతినిధులు భవన డాక్యుమెంట్లు జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. అనంతరం విద్యార్థులచే ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి డి.ఈ.ఓ. శ్రీనివాస్‌రెడ్డి, హెచ్.ఎం. ఆదిత్య వర్ధన్‌రాజు,ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మౌలాలి దర్గా ర్యాంప్, ఆర్‌యూబీ,ఆర్‌ఓబీ నిర్మాణాలను వేగవంతం చేయండి

### ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: చారిత్రాత్మక మౌలాలి దర్గా వద్ద చేపట్టిన ర్యాంప్ నిర్మాణ పనులతో పాటుగా, మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఆర్ యుబీ, ఆర్‌ఓబీ నిర్మాణ పనులను వెంటనే ప్రారం భించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అధికారులకు సూచించారు. ఈ మేరకు శనివారం తన క్యాంపు కార్యాలయంలో బల్దియా ప్రాజెక్ట్స అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం లో ఎమ్మెల్యే మాట్లాడారు. గౌతంనగర్ రైల్వే క్రాసింగ్ వద్ద ఆర్ యుబీ, ఆర్ కె పురం ఫ్లై ఓవర్ నిర్మాణం, మౌలాలి గుట్టపై నిర్మిస్తున్న ర్యాంప్ నిర్మాణా ల పురోగతిపై కూలంకుషంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, అధికారులకు పలు సూచనలు చేశారు. తాను ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో ఆయా నిర్మాణ పనులకు రూ 245 కోట్లు మంజూరైనాయని తెలిపారు. వెంటనే ఆర్ కెపురం ఆర్ యూబీ, ఆర్‌ఓబీ నిర్మాణాలు ప్రారంభించాలన్నారు. గౌతంనగ ర్ ఆర్ యూబీ నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుని, ఈ పనులు త్వరగా ప్రారంభించాలని ఎమ్మెల్యే సూచించారు. మౌలాలి గుట్టపై నిర్మిస్తున్న ర్యాంప్ పనులు నెమ్మదిగా నడుస్తున్నాయని, ఈ పనులు మరింత వేగవంతం చేయాలని ఎమ్మెల్యే, అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో జీహెచ్‌ఎంసీ ప్రాజెక్ట్స ఈఈ రోహిణి, రేణుక, డిఈ సుదర్శన్, ఎఈ ప్రశాంత్, బీఆర్‌ఎస్ నాయకులు రావుల అంజయ్య, మేకల రాముయాదవ్, మోనార్ భాగ్యనంద్ రావు, అమీనుద్దీన్, వంశీ ముదిరాజ్, శ్రీనివా స్ రెడ్డి,శివాగౌడ్, సుమన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## నియోజకవర్గంలోని మౌలిక సదుపాయాలకు కృషి చేస్తా



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రజలకు మౌలిక సదుపాయాలు విషయమై ఎటువంటి ఇబ్బంది ఉన్న తమను సంప్రదించాలని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం నాడు కెపిహెచ్ బి డివిజన్లోని కాలనీలోని ఇండస్ విల్లాస్ స్థానికుల ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అధికారులతో కలిసి డివిజన్లోని ఇందు విల్లాస్ వద్ద స్ట్రోమ్ వాటర్ కి సంబంధించి నూతన పైప్ లైన్ నిర్మాణంలోని పనులను పరిశీలించి పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధికి ఎక్కడా కూడా రాజీ పడకుండా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సాయిబాబా చౌదరి, రాజేష్, అధికారులు డిఈ శంకర్ ,ఏఈ సాయి ప్రసాద్ , హెచ్ఎమ్డబ్ల్యూఎస్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# మాదాపూర్‌లో సీసీ రోడ్డు పనులను పరిశీలించిన పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ





మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ కాలనీ లో రూ. 48.50 లక్షల అంచనావ్యయంతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కాలనీ వాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ వీలైనంత త్వరగా సిసిరోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు కాంట్రాక్టర్ కు సూచించారు.శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృఎద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని ఎమ్మెల్యే గాంధీ గారు చెప్పడం జరిగినది. నియోజకవర్గ అభివృఎద్ధికి శాయశక్తులా కృఎషి చేస్తానని ,అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృఎషి చేస్తానని ,నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని నియోజకవర్గ అభివృఎద్ధికి శాయశక్తులా కృఎషి చేస్తానని ,అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృఎషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, సాంబశివరావు, గుమ్మడి శ్రీనివాస్, సాంబయ్య, పూర్ణ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పనులు వేగవంతం చేయండి

## హైదరాబాద్ మెట్రో రైల్ అధికారులను కలిసిన నార్త్ హైదరాబాద్ మెట్రో రైల్ సాధన సమితి అధ్యక్షుడు ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్



హైదరాబాద్, మేజర్ న్యూస్:మేడ్చల్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ కోసం డీపీఆర్ తయారు చేస్తున్న సందర్భంగా, ఈరోజు సాయంత్రం హైదరాబాద్ మెట్రో రైల్ ఎండి ని హైదరాబాదులోని వారి కార్యాలయంలో ఎన్ ఎస్ వి ఎస్ రెడ్డి ఎండి సూచన మేరకు సంబంధిత అధికారులతో కలిసి ముఖ్యమైన సూచనలు మరియు సమాచారంతో వినతి పత్రం ఇవ్వడం జరిగిందని నార్త్ హైదరాబాద్ మెట్రో రైల్ సాధన సమితి అధ్యక్షుడు ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ మరియు మేడ్చల్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు పాతూరి సుధాకర్ రెడ్డి తెలియచేశారు. మేడ్చల్ నగరంలోని బస్ డిపో నుండి అత్వెల్లి, డబిల్ పూర్ వరకు మెట్రో రైలును మార్గాన్ని పొడిగించాలని కోరుతూ గండిమైసమ్మ మార్గములో కూడా మెట్రో రైల్ ను పొడిగించాలని సూచించారు. అదేవిధంగా అధికారులు ప్రతిపాదిస్తున్న మేడ్చల్ మెట్రోస్టేషన్ నుండి హైవే 44 అత్వెల్లి శివారు సరిహద్దు దగ్గర సోమవారం గ్రామ రెవెన్యూ సర్వేనెంబర్ 80 లోని ప్రభుత్వ అసైన్డ్ భూమి 100 ఎకరాలు ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని హెచ్ఎండిఏ సర్వే నంబర్ కాపీ తో అధికారులకు వివరించారు. ఈ స్థలంలో మెట్రో రైల్వే స్టేషన్ టర్మినల్ మరియు మెట్రో రైల్ వర్క్ షాప్ నిర్మాణం చేయాలని మీకు విజ్ఞప్తి చేస్తు, వీటి వల్ల స్థానికంగా మేడ్చల్ ప్రాంత యువకులకు ఉద్యోగ అవకాశాలు మరియు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని విజ్ఞప్తి చేశారు. పైన పేర్కొన్న ముఖ్య ప్రతిపాదనలను విన్న అధికారులు సానుకూలంగా స్పందించారని వాటిని పరిశీలించి వీటిపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారని వివరించారు.

# డాక్టర్ రాజ్ నారాయణ్ ముదిరాజ్‌కు అంతర్జాతీయ సంస్థ యునెస్కో ఘన సన్మానం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : 40 సంవత్స రాలుగా సమాజానికి చేస్తున్న సేవలు మరవరానివని, నేటి యువత, విద్యార్థులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ ను ఆదర్శంగా తీసుకొని సమాజాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని అంతర్జాతీయ సంస్థ యునోస్కో క్లబ్స్ ఇన్ సౌత్ ఇండియా రీజినల్ కోఆర్డినేటర్ శ్రీ రామనాథం పరమేశ్వరరావు అన్నారు. శనివారం హైదరాబాదులో శ్రీ పరమేశ్వర ఆధ్వర్యంలో డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ ఇటీవల యూనివర్సిటీ ఆఫ్ నాట్ ఎక్సెస్ అమెరికా నుండి అవార్డు పొందిన సందర్భంగా ఆయనను ఘనంగా అభినందించారు. గత నాలుగు శతాబ్దాలుగా పర్యావరణ పరిరక్షణ, శాంతి, మతసామరస్యం, పొగాకు వ్యతిరేకం, ధూమపానం, మాదకద్రవ్యాలపై జాగృఎతి వివరాలు, గుండె, క్షయ, కిడ్నీ, క్యాన్సర్ వంటి వ్యాధులపై అవగాహన, ఉచిత శిబిరాలు తో పాటు విద్యార్థి యువజన సంక్షేమ అభివృఎద్ధి కొరకు నిరంతరం కృఎషి చేస్తున్నందుకు సన్మానించామని అన్నారు. డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ ప్రస్తుతం తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులుగా, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర చైర్మన్ సేవలందిస్తూ, కేంద్ర మంత్రులు, రాష్ట్ర ముఖ్యమంత్రిలు, హైకోర్టు న్యాయమూర్తులచే ఎన్నో అవార్డులు అందుకున్నారనీ పేర్కొన్నారు.



కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ సిఐగా రాజేష్ బాధ్యతలు స్వీకరించారు. శేరిలిం గంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఏకాంత్ గౌడ్ సిఐ రాజేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియ జేశారు.

# ప్రాపర్టీ ట్యాక్స్ పరిష్కారం (పీటీపీ) పేరుతో.... మార్చి 29 వరకు ప్రతి శనివారం ఆస్తి పన్ను పరిష్కారం

## చందానగర్ సర్కిల్ డివ్యూటీ కమిషనర్ పి.మోహన్ రెడ్డి




చందానగర్,మేజర్ న్యూస్ : ఆస్తిపన్ను సమస్యల పరిష్కారం కోసం ప్రాపర్టీ ట్యాక్స్ పరిష్కారం కార్యక్రమాన్ని 22 నుంచి 29 వరకు ప్రతి శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సర్కిల్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు చందానగర్ సర్కిల్ డివ్యూటీ కమిషనర్ పి.మోహన్ రెడ్డి తెలిపారు.ఈ సందర్బంగా డివ్యూటీ కమీషనర్ పి. మోహన్ రెడ్డి మాట్లాడుతూ... ఈ కార్యక్రమంలో ఆస్తి పన్ను సమస్యలు, వునఃసమీక్షా అభ్యర్థనలు, ఆస్తిపన్ను అంచనాల్లో సవరణలు, బిల్ కలెక్టర్ల ద్వారా చెల్లింవుల నమోదు, ఆన్లైన్ బకాయిలు సరి చేయడం, కోర్టు కేసుల పరిష్కారం, ఐజిఆర్ఎస్ సమస్యలు స్వయం మూల్యాంకనం (సెల్ఫ్ అసెస్మెంట్) సంబంధిత విషయాలు, ఇతర పన్ను సంబంధిత సమస్యలు తదితర అంశాలను పరిష్కరించేందుకు ఈ ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రాపర్టీ టాక్స్ పరిష్కారం కార్యక్రమం ఫిబ్రవరి 22న, మార్చి 01, 8, 15, 22, 29 తేదీలలో ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు డివ్యూటీ కమిషనర్ కార్యాలయం లో నిర్వహిస్తున్నామని, ఆస్తిపన్నుకు సంబంధించిన ఏవైనా సమస్యలున్న వారు చందానగర్ డివ్యూటీ కమిషనర్ కార్యాలయంలో పైన పేర్కొన్న తేదీలలో నిర్వహించు ప్రాపర్టీ టాక్స్ పరిష్కారం కార్యక్రమంలో సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. చందానగర్ సర్కిల్ పరిధిలోని ప్రజలు తమకు సంభందించిన ఆస్తి పన్ను మరియు ట్రేడ్ లైసెన్స్ ల బకాయిలు చెల్లించి హైదరాబాద్ నగర అభివృఎద్ధికి తోడ్పడాలని డీసీ కోరారు.

### సిపిఐ శత జయంతి కార్యక్రమాన్ని

## విజయవంతం చేయాలి

మహేశ్వరం,మేజర్న్యూస్(ఫిబ్రవరి 22): భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని తుక్కుగూడలో మార్చి 11న నిర్వహించే జిల్లా స్థాయి సెమినార్ కార్యక్రమాని విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య కార్యకర్తలకు పిలుపుని చ్చారు. శనివారం తుక్కుగూడ పుర పాలక సంఘం కేంద్రం లో విలేక రుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. మహేశ్వరం నియో జకవర్గం తుక్కుగూడ మున్సిపల్ కేంద్రంలో నిర్వహించబోయే సెమినార్ కు ముఖ్య అతిధులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ప్రొఫెసర్ హర గోపాల్, పాశం యాదగిరి హాజరవుతారని తెలియజేశారు. ఈ సెమినార్‌లో వేలాది సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

IN THE COURT OF THE HON'BLE CHAIRMAN LAND REFORMS APPELLATE TRIBUNAL FOR RANGA REDDY -CUM- II ADDL DISTRICT & SESSION'S JUDGE RANGAREDDY DISTRICT, AT: L B NAGAR
IA NO. 1519 OF 2024
IN
IA NO. 1520 OF 2024
IN
OS NO. 814 OF 2024
Between:
1.Ahsan Ali, & others
..Petitioners / Plaintiffs
AND
1.Saleh Bin Mohammed& others
..Respondents /.Defendants
TO,
1.Mohammed Zubair, S/o. M.A. Jabbar, ( R2) Aged about 45 years, Occ : Business, R/o. 18-7-423/756/1, AmannagarColony,Hyderabad
2.Syed Asad Ali, S/o. Syed Amjad Ali, (R3) Aged about 55 years, Occ: Business,R/o.16-2-708, Akbar Bagh, Malakpet, Hyderabad
Please take notice that, the above named Petitioners /Plaintiffs filed a suit for seeking declaration along with interim injunction petition for seeking ad-interim Injunction both not to alienate and not to interfere of the suit schedule properties you are made as party to the above said suit and IA No. 1519 /2024 & IA No. 1520 /2024 the matter is posted to 10-03-2025 for the appearance before the above said Court at 10.30 A.M. hence you are hereby directed to appear in person or through an advocate, before the above court on the above mentioned date, failing which the matter will be decided in Exparte.
(BY ORDER OF THE HON'BLE COURT)
Sd/-L.V.Ramana Rao,
Advocate for Plaintiffs
Office 305, III floor, Sri Venkata Sai Residency, Mylargadda,
Secunderabad PIN 500061
Cell : 9848288542

# చార్ ధామ్ యాత్రకు భారత్ గౌరవ్ రైలు




అమీర్ పేట,మేజర్ న్యూస్:చార్ ధామ్ యాత్ర కోసం మొదటి భారత్ గౌరవ్ రైలు అందుబాటులోకి వచ్చింది.గర్వాల్ మండల్ వికాస్ నిగమ్ లిమిటెడ్,టూర్ టైమ్స్ భాగస్వామ్యంలో భారతీయ రైల్వే సహకారంతో రైలు నిర్వహణ జగరనుంది.అందుకు సంబంధించిన వివరాలను నిర్వాహకులు వెల్లడించారు.శనివారం జరిగిన సమావేశంలో గర్వాల్ మండల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ పీఆర్ఓ వీరేందర్ సింగ్ రాణా,టూర్ టైమ్స్ రీజనల్ మేనేజర్ రమేశ్ అయ్యంగార్ మాట్లాడుతూ ప్రత్యేక పర్యాటక రైలులో హరిద్వార్, యమునోత్రి, గంగోత్రి, బద్రీనాథ్ సందర్శించే అవకాశం కల్పిస్తున్నామన్నారు.16 రోజుల పాటు సాగే ఈ యాత్ర మే 08, 2025న ప్రారంభమవుతందన్నారు.అందుకోసం బుకింగ్లు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఫస్ట్,సెకండ్,థర్డ్ ఏసీలతో పాటు స్లీపర్ కోచ్చు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు.అంతేకాకుండా గమ్యస్థానం,మార్గాల గురించిన సమాచారం కోసం అనౌన్స్ మెంట్లు ఉంటాయన్నారు.సీసీటీవీ కెమెరాలు,టూర్ మేనేజర్,ప్రతి కోచ్ లో హౌజ్ కీపింగ్, సెక్యూరిటీ సిబ్బంది వంటి సౌకర్యాలు ఉంటాయని వివరించారు.నిర్దేశిత ప్రాంతాల్లో వసతి కూడా కల్పిస్తారన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ప్రయాణం కోసం లీవ్ ట్రావెల్ కన్సెషన్ ఉపయోగించుకోవడంతో పాటు రీయంబర్స్ మెంట్ క్లెయిమ్ చేసుకోవచ్చని వెల్లడించారు.బుకింగ్స్ కోసం ..సందర్శించాలని, వివరాలను కోసం 91600 21414, 91600 91414 ఫోన్ నెంబర్ లలో సంప్రదించాలని కోరారు.

# మహాశివరాత్రితో ముగియనున్న కుంభమేళా..!

## • ఒకే ఒక్కరైలు రద్దుతో భక్తుల ఆశలపై నీళ్లు చల్లిన రైల్వే • కుంభమేళాకు వెళ్లేదెలా? : నోరి సత్యమూర్తి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఉన్న ఒకే ఒక్క రైలు రద్దుతో నగరం నుంచి అతిపెద్ద ఆధ్యా త్మిక కార్యక్ర మం కుంభమేళాకు వెళ్లాలనుకుం టున్న భక్తుల ఆశలపై రైల్వే బోర్డు నీళ్లు చల్లిం దని ప్రశాంత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నోరి సత్యమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ నుంచి ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్, కాశీ నగరాల మీదుగా బిహార్ కు వెళ్లే దానాపుర్ ఎక్స్ ప్రెస్ (12791), అటు నుంచి వచ్చే ఎక్స్ ప్రెస్ రైళ్ల(12792)ను ఈ నెల 20 నుంచి 28 వరకు తొమ్మిది రోజుల పాటు రద్దు చేసింద న్నారు. ఇటార్సి- ప్రయాగ్ రాజ్ మార్గంలో.. అదే విధంగా ఉత్తరాది రాష్ట్రాల నుంచి ప్రయాగ్ రాజ్ కు నిత్యం వందలాది రైళ్లు నడుస్తున్నాయి..కానీ, సికింద్రాబాద్ నుంచి వెళ్లే ఏకైక రెగ్యులర్ రైలును బోర్డు ఏకపక్షంగా రద్దు చేయడంతో ప్రయాణికులు కుంభమేళా కు వెళ్ళే అవకాశం లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మహాకుంభ మేళాలో ఈ వారం మరింత కీలకం. ఈ నెల 26న మహాశివరాత్రి పర్వదినం ఉంది. కుంభ మేళాకు వెళ్లి త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం చేయాలని భక్తులు భావిస్తుంటారని తెలిపారు. అక్కడికి వెళ్ళేందుకు ప్రత్యామ్నా యం చూపకుండా ఉన్న ఒక్క రైలును రద్దు చేయడంతో కుంభమేళాకు వెళ్లే వీలు లేకపోవడంతో సామాన్య,మధ్య తరగతి కుటుంబాల వారు అసంతృాప్తిగా ఉన్నార న్నారు. 2 నెలల ముందే రైలు ప్రయాణానికి ఏర్పాట్లు చేసుకుని, ముందస్తుగా రైలుటికెట్ రిజర్వేషన్ చేసుకున్నా ఫలితం లేకుండా పోయిందన్నారు. చాలా మంది కుంభ మేళా తో పాటు పక్కనే ఉన్న కాశీ నగరం, అయో ధ్య కు వెళ్లి రావాలని అనుకుంటా రని, ఇప్పు డు ఆ అవకాశం లేకుండా పోయిందని వాపో యారు.సికింద్రాబాద్-దానాపుర్ రెగ్యులర్ ఎక్స్‌ప్రెస్ రైలును రద్దు చేసిన రైల్వే అధికా రులు, ఫిబ్రవరి 20 నుంచి 28 తేదీల్లో చర్లపల్లి-దానాపుర్ మధ్య ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినా ఫలితం లేదన్నారు. ఈ రైళ్లు నల్గొండ, విజయవాడ, భువనేశ్వర్, పట్నా మీదుగా దానాపుర్ కు మాత్రం వెళ్తా యని, అటు 'ప్రయాగ్ రాజ్' కానీ, ఇటు 'కాశీ' కానీ వెళ్లబోవన్నారు. కుంభమేళాకు వెళ్ళాలనుకునే భక్తులు ఇబ్బందులను ఇక నైనా రైల్వే అధికారులు గుర్తించి,అక్కడికి వెళ్ళడానికి రైలు ఏర్పాటు చేయాలని నోరి సత్యమూర్తి కోరారు

## వ్యాపారులు ట్రేడ్ లైసెన్స్ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి : డీసీ పి.మోహన్ రెడ్డి




శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : వ్యాపారులు తమ ట్రేడ్ లైసెన్స్ ల కోసం ఆన్లైన్ అప్లికేషన్ ద్వారా నమోదు చేసుకోవాలని చందానగర్ సర్కిల్ -21 డిప్యూటీ కమీషనర్ పి. మోహన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం డీసీ పి. మోహన్ రెడ్డి అధ్యక్షతన ట్రేడ్ లైసెన్స్ విభాగం సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. డిప్యూటీ కమీషనర్ మాట్లాడుతూ... వ్యాపారులందరూ వెంటనే ప్రొవిజనల్ ట్రేడ్ లైసెన్స్ సర్టిఫికేట్ పొందడం కోసం ఆన్లైన్ చెల్లింపు చేయడం ద్వారా ట్రేడ్ లైసెన్స్ పొందే అవకాశాన్ని పొందాలని జిహెచ్ఎంసీ వెబ్సైట్ .../ మీ-సేవా కేంద్రాలు ద్వారా పునరుద్ధరించుకోవాలని, ఇప్పటి వరకు ట్రేడ్ లైసెన్స్ పొందని వ్యాపారులు తాజాగా ట్రేడ్ లైసెన్స్ కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని, అలా చేయడంలో విఫలమైతే షెడ్యూల్ ప్రకారం జరిమానాలు విధించబడతాయి. మరింత సమాచారం కోసం జిహెచ్ఎంసీ వెబ్సైట్ ... నుండి పొందవచ్చునని తెలిపారు. ప్రస్తుతం ఉన్న ట్రేడ్ లైసెన్స్ డిసెంబర్ 31, 2024తో ముగిసిందని గుర్తు చేశారు. ఈ క్రమంలో కొత్తగా జనవరి 31, 2025లోపు ఆయా వ్యాపారులు ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ చేసుకోలేని వారు అదనపు రుసుము చెల్లించి రెన్యూవల్ చేసుకోవాల్సిందని సూచించారు. చెల్లింపు తర్వాత ట్రేడ్ లైసెన్స్ సర్టిఫికేట్ జారీ చేయబడుతుందని అన్నారు. ఇది జనవరి 2025 నుంచి డిసెంబర్ 2025 వరకు చెల్లుబాటు అవుతుందని తెలిపారు.రహదారి కొలతల ఆధారంగా ట్రేడ్ లైసెన్స్ ఫీజులు నిర్ణయించబడతాయి: 20 అడుగుల సింగిల్ లేన్లకు చదరపు అడుగులకు 3రూపాయలు పర్ స్క్వేర్ ఫీట్, డబుల్ లేన్లకు చదరపు అడుగులకు 4రూపాయలు పర్ స్క్వేర్ ఫీట్, 30 అడుగుల రోడ్లకు చదరపు అడుగులకు 4 రూపాయలు పర్ స్క్వేర్ ఫీట్ మరియు 30 అడుగుల కంటే ఎక్కువ వెడల్పు ఉన్న రోడ్లకు చదరపు అడుగులకు 6 రూపాయలు పర్ స్క్వేర్ ఫీట్, అదనంగాపచ్చదనం ఛార్జీలు తప్పనిసరి అని తెలిపారు. చందానగర్ సర్కిల్ పరిధిలోని అన్ని హోటళ్లపై తనిఖీలు నిర్వహించి ఆహార కల్తీని అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని, హోటల్లు మరియు తినుబండారాలను క్రమం తప్పకుండ తనిఖీలు నిర్వహించాలని మరియు అన్ని వ్యాపార సముదయాల ట్రేడ్ లైసెన్స్ లను తనిఖీ చేయాలనీ డిప్యూటీ కమీషనర్ గారు లైసెన్స్ ఆఫీసర్ మరియు అసిస్టెంట్ లైసెన్స్ ఆఫీసర్ ను ఆదేశించారు.ఈ సమావేశంలో డా. కె. ఎస్. రవి, కృాఎష్ణ, అసిస్టెంట్ లైసెన్స్ ఆఫీసర్, నరేందర్ ,సీనియర్ అసిస్టెంట్ ఎస్ ఆర్ పి లు పాల్గొన్నారు.

# వర్గీకరణపై మాదిగల్లో అపోహలు కలిగించవద్దు

## మాదిగ, మాదిగ అనుబంధ కులాల ఐక్యవేదిక నేతల విజ్ఞప్తి




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం అనంతరం దక్కిన వర్గీకరణలో తేడాలు ఉన్నాయంటు మందకృాఎష్ణ, మాదిగల్లో అపోహలు కల్పిస్తున్నాడంటూ మాదిగ ,మాదిగ అనుబంధ కులాల ఐక్యవేదిక రాష్ట్ర చైర్మన్ మేడి పాపయ్య మాదిగ ఆరోపించారు. ఈ మేరకు శనివారం బషీర్ బాగ్, ప్రెస్ క్లబ్లో ఐక్యవేదిక కో చైర్మన్ తూర్పాటి హనుమంతు అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు. ఐక్యవేదిక నేతలు ఇటిక రాజు మాదిగ, జున్ను కనకరాజు మాదిగ ,మేరీ మాదిగ ,సంగీతవు రాజలింగం మాదిగ లతో కలిసి ఆయన మాట్లాడారు. మాదిగలు పండుగ చేసుకునే తరుణంలో మందకృాఎష్ణ నిప్పులు చల్లుతున్నాడని ఆవేదన చెందారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ పై నిండు అసెంబ్లీలో చేసిన హామీకి కట్టుబడి, తన మాటను నిలుపుకుంటున్న నేపథ్యంలో మందకృాఎష్ణ నియంతల మాట్లాడుతున్నాడని చెప్పారు. ఆరోగ్య మంత్రి దామోదర్ రాజనర్సింహను మాదిగ కాదు ఉప కులం వ్యక్తి అంటూ, మంత్రి పదవికి రాజీనామా చేయాలని మందకృాఎష్ణ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. 9% మాదిగలకు రిజర్వేషన్ ఇచ్చినప్పుడు 11% కావాలని, ఇప్పుడేమో ఏబీసీ గ్రూపుల్లో కులాల చేర్పులో తేడా ఉందని ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉంద న్నారు. మొదటినుంచి వర్గీకరణను వ్యతిరేకరించిన నేతకాని వారిని తన వెంట పెట్టుకొని మీడియా సమావేశాలు నిర్వహించడం దురదృాఎష్టకరమ న్నారు. షమీ మక్తర్, సబ్ కమిటీ ఉత్తమ్ లు సమగ్ర సర్వే తో వర్గీకరణ చేశారని అన్నారు. బుడిగజంగాలపై నీ ఆందోళన అర్థరహితమని ఖండించారు. మాదిగ మేధావులను ఎందుకు కలువుకపోవడం లేదంటూ ప్రశ్నించారు. 30 ఏళ్లుగా వర్గీకరణ కోసం పోరాడిన వారు, నీ వెంట ఎందరున్నారని నిలదీశారు. లక్ష డప్పుల ప్రోగ్రాం ను మంత్రి రాజనర్సింహ అడ్డుకున్నాడంటూ అపోహలు మాదిగల్లో కల్పించడం నీ అజ్ఞానానికి నిదర్శనం అని ఎద్దేవా చేశారు. మాదిగల మనోభావాలకు వ్యతిరేకంగా మందకృాఎష్ణ మాదిగ ప్రయాణిస్తే ,తన ఇంటిని ముట్టడిస్తామని ఇటుక రాజు మాదిగ హెచ్చరించారు. ఈనెల 25న భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని మేడి పాపయ్య మాదిగ పేర్కొన్నారు. ఈ సమావేశంలో పాలడుగు శ్రీనివాసరావు మాదిగ, గద్ద యాదయ్య మాదిగ, కొనపాటి శ్రీనివాస్ మాదిగ, జీ.డి నరసింహ మాదిగ, యాదగిరి మాదిగ, సంఘ పాక యోసోపు మాదిగ, డాక్టర్ మేడి రమణ మాదిగ, మంద జయన్న మాదిగ తదితరులు పాల్గొన్నారు

## పేదల వైద్య సేవలకు సహకారం : ఎమ్మెల్యే పద్మారావు గౌడ్




సీతాఫలమండి, మేజర్ న్యూస్: నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలను పొందేందుకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. చిలకలగూడా కు చెందిన బాలామణి, మంజుల వైద్య సహాయానికి రూ.3.50 లక్షల మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి నిధుల మంజూరు పత్రాలను (ఎల్.ఓ.సీ)లను పద్మారావు గౌడ్ శనివారం సీతాఫలమండిలోని తమ కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ ప్రజలు అత్యవసర సందర్భాల్లో సీతాఫలమండిలోని తమ కార్యాలయాన్ని సంప్రదించాలని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హిందూ సమాజంలో అంటరానితనాన్ని దూరం చేయాలి :విహెచ్‌పి

### ప్రారంభమైన విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు




సోమాజిగూడ /మేజర్ న్యూస్ : హిందూ సమాజంలో అంటరానితనాన్ని దూరం చేయాలని విశ్వహిందూ పరిషత్ అఖిలభారత సహ సంఘటన కార్యదర్శి వినాయక రావు దేశ్ పాండే అన్నారు. కులాలుగా, జాతులుగా విడిపోయిన హిందూ సమాజమంతా సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. కులాలను, పేదరికాన్ని, అనారోగ్యాన్ని ఆసరా చేసుకుని మతమార్పిడికి పాల్పడుతున్న దుష్టశక్తులను తరిమికొట్టాలని అన్నారు. శనివారం ఉదయం శ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఫిబ్రవరి 22 ,23వ తేదీలలో సమావేశాలు కొనసాగుతాయి. మేడ్చల్ జిల్లాలోని అన్నోజిగూడ ప్రాంతంలో గల రాష్ట్రీయ విద్యా కేంద్రంలో కొనసాగుతున్న ఈ సమావేశాలకు రాష్ట్రంలోని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, ఆపై స్థాయి బాధ్యతగల వ్యక్తులు సమావేశానికి హాజరయ్యారు. విశ్వహిందూ పరిషత్ జాతీయ, రాష్ట్ర నాయకులు మార్గదర్శనం చేస్తున్నారు. కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ తెలంగాణ ప్రాంత ప్రచారక్ లింగం శ్రీధర్ గారు, విశ్వహిందూ పరిషత్ జాతీయ, రాష్ట్ర నాయకులు స్థాను మలయన్, సత్యం జి , సత్య రవికుమార్ , నరసింహమూర్తి, లక్ష్మీనారాయణ , రామ్ సింగ్, సునీత రెడ్డి, పగుడాకుల బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మాధవరం కాంతారావుకు జన్మదిన శుభాకాంక్షలు

### వడ్డేపల్లి రాజేశ్వరరావు





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి కాంతారావు జన్మదిన వేడుకలు కూకట్ పల్లి బిజెపి కార్యాలయంలో ఘనంగా జరిగాయి. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కాంతారావుకు శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం కాంతారావు పుట్టినరోజు సందర్భంగా బీజేపీ కార్యాలయ ప్రాంగణం నందు నిర్వహించిన రక్తదాన శిబిరంలో రక్తాన్ని దానం చేసిన దాతలకు రాజేశ్వరరావు సర్టిఫికెట్లు అందించి వారిని అభినందించారు .ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు, అర్శనపల్లి సూర్యారావు, జిల్లా కో కన్వీనర్ యాంజాల పద్మయ్య, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు నియోజకవర్గంలోని బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్లాపూర్‌మెట్ శ్రీ చైతన్య స్కూల్‌లో ఘనంగా ఫామిలీ బ్లూమ్ కార్యక్రమం





హైదరాబాద్, మేజర్‌న్యూస్: అబ్దుల్లాపూర్‌మెట్ శ్రీ చైతన్య స్కూల్‌లో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా ఘనంగా ఫామిలీ బ్లూమ్ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులతో పాదపూజ కార్యక్రమం జరిపి తల్లిదండ్రుల ఆశీర్వచనం తీసుకున్నారు. ఇది చూడడానికి కన్నులపండుగగా తల్లిదండ్రుల సంతోషానికి అవధులు లేకుండా, పిల్లల ప్రేమ ఆప్యాయతతో మనసు నిండిపోయి కన్నీటి బాష్పాలు పెట్టుకుని ఆనందపడ్డారు. ఈ సందర్భంగా ఏజీఎం కాశిమ్ అలీ, కోఆర్డినేటర్ రమేష్, ప్రిన్సిపాల్ డా. నాగరాజు, డీన్ శ్రీకాంత్ మాట్లాడుతూ స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా ఫ్యామిలీ బ్లూమ్ అనే కాన్సెప్ట్ ఫిబ్రవరి మాసానికి గాను భారత దేశ ఔనత్యాన్ని సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించటం, తద్వారా కుటుంబంలోని నైతిక విలువలు, సాంప్రదాయ విలువలు, కుటుంబ సభ్యులమధ్య బంధాన్ని దృఢపరిచేవిదంగా ఏ కార్యక్రమం నిర్వహించటం పతిసంవత్సరం జరుగుతుందని అన్నారు. విద్యార్థులలో చిన్నతనం నుండి కుటుంబ విలువలు నేర్పటం ద్వారా మంచి సామాజిక పరిణితి కలిగి ఉండి, చక్కని క్రమశిక్షణతో పిల్లలు తమ యొక్క భవిష్యత్తు కార్యక్రమాలకు అదే విధంగా విద్యకు ఎంతగానో ఉపయోగపడుతాయని, శ్రీ చైతన్య యాజమాన్యం భావించి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించి తల్లిదండ్రులలో వారి కుటుంబ పెద్దలతో చక్కని బంధాన్ని ఏర్పర్చడానికి , పాదపూజ చేయడం ద్వారా పిల్లలకు మన సంస్కృతి సంప్రదాయాలు నేర్పిస్తూ చక్కని జీవితాన్ని గడిపేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, పిల్లలు ఎన్నోరకాల ఉద్వేగాలతో తల్లిదండ్రులు పడుతున్నటువంటి శ్రమ వారి త్యాగాలను పిల్లలు తెలుసుకొని ఆ తల్లిదండ్రుల గొప్పతనాన్ని అందరి ముందు సగౌరవంగా పొగిడి వారి పాదపూజ చేసి, చిరు బహుమతులు ఇచ్చి తల్లిదండ్రుల యొక్క ఆశీర్వచనం తీసుకొని ఎంతో మైమరచిపోయారు, తల్లిదండ్రులకి ఇటువంటి అరుదయిన దృశ్యాన్ని చూడటంలో రెండుకళ్ళూ సరిపోలేదు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య స్కూల్స్ చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, ఏజీఎం. కాశిమ్ అలీ, కోఆర్డినేటర్ రమేష్, ప్రిన్సిపాల్ డా. నాగరాజు, డీన్ శ్రీకాంత్, ప్రైమరీ ఇంచార్జి ఎస్ . అనూష , పి .పి .టి ఇంచార్జి కె . మనిషా , బోధనా బోధనేతర సిబ్బంది పాల్గొని అందరిని పిల్లల్ని అభినందించారు.

## ఘనంగా బ్లాక్ బోర్డ్ పబ్లిక్ స్కూల్ సైన్స్ ఫెయిర్, జూనియర్ చెఫ్ కార్నివాల్ ఫుడ్ ఫెస్టివల్

- విద్యార్థుల ప్రతిభకు గర్వపడిన తల్లిదండ్రులు
- సైన్స్ ఫెయిర్‌లు విద్యార్థులకు కొత్త విషయాల పట్ల ఆసక్తిని పెంచుతాయి
- బ్లాక్ బోర్డ్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్లు రామ్‌లాల్, ప్రవల్లిక






వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ శివారు ఇంజాపూర్‌లోని బ్లాక్ బోర్డు పబ్లిక్ స్కూల్ లో సియాకో పేరుతో నిర్వహించిన సైన్స్ ఫెయిర్, జూనియర్ చెఫ్ కార్నివాల్ ఫుడ్ ఫెస్టివల్ ఆహూతులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం విధ్యార్ధులకు సైన్స్, ఫుడ్ కళలో తమ ప్రతిభను చూపే గొప్ప అవకాశాన్ని ఇంజాపూర్ బ్లాక్ బోర్డ్ పబ్లిక్ స్కూల్ అందించింది. జూనియర్ చెఫ్ కార్నివాల్ ఫుడ్ ఫెస్టివల్ లో చిన్నారులు తమ వంటక నైపుణ్యాలను ప్రదర్శిస్తు,ఆరోగ్య కరమైన, రుచికరమైన వంటకాలతో విద్యార్థులు తక్కువ సమయంలో తేలికగా చేయగలిగే రుచికరమైన ఆహార పదార్థాలు ప్రధానంగా ప్రదర్శించబడ్డాయి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రత్యేక అతిధులు విధ్యార్థుల వంటకాలను ఆస్వాదిస్తు వారి క్రియేటివిటీని మెచ్చుకున్నారు. సియాకో సైన్స్ ఫెయిర్ లో విద్యార్థులు రకరకాల సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో పర్యావరణ హిత పరిశోధనలు, స్మార్ట్ టెక్నాలజీలు, వినూత్న ఆవిష్కరణలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. విద్యారుధ్లు తమ సృజనాత్మకతను ఉపయోగించి అనేక ప్రయోగాలను ప్రదర్శించారు. ముఖ్యంగా సౌరశక్తి అధారిత యంత్రాలు, కృత్రిమ మేధస్సుతో పని చేసే ప్రాజెక్టులు, పర్యావరణ హిత శోధనలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ రెండు ఈవెంట్లలో విద్యార్థులు తమ సైన్స్ పరిజ్ఞానాన్ని వంట నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి మంచి అవకాశాన్ని పొందారు. ఈ కార్యక్రమం వారి ఆలోచనా విధానాన్ని, సృజనాత్మకతను పెంపొందించడానికి సహాయ పడింది. ఈ వేడుకను వీక్షించిన తల్లిదండ్రులు తమ ఆనందాన్ని పంచుకున్నారు. పిల్లలు సైన్స్ ఫెయిర్ అండ్ ఫుడ్ ఫెస్టివల్‌లో తమ ప్రతిభను ప్రదర్శించడం చూసి గర్వంగా అనిపించిందని, ఇలాంటి కార్యక్రమాలు వారి ఆలోచనా విధానాన్ని మెరుగుపరచడానికి, కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడానికి ఉపయోగపడతాయని తల్లిదండ్రులు తమ అభిప్రాయలను వెల్లడించారు. విద్యార్థుల ప్రతిభను చూసి ఆశ్చర్యంగా అనిపించిందని, వంట, శాస్త్రీయ ప్రయోగాల్లో చిన్నారుల క్రియెటివిటి అద్భుతంగా ఉందంటు కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల మేనేజ్‌మెంట్‌కు అభినందనలు తెలిపారు. బ్లాక్ బోర్డ్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్లు ఎన్. రామ్‌లాల్, ఎన్ ప్రవల్లికలు మాట్లాడుతూ ఈ విధమైన కార్యక్రమాలు విద్యార్థుల సృజనాత్మకతను, కొత్త విషయాలను నేర్చుకునే ఆసక్తిని పెంపొందిస్తాయని తెలిపారు. పిల్లలు పుస్తకాలకే పరిమితం కాకుండా ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను పొందటానికి ఈ సైన్స్ ఫెయిర్ అండ్ ఫుడ్ ఫెస్టివల్ ఉపయోగపడిందన్నారు. తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల ప్రోత్సాహం వల్ల ఈ ఈవెంట్ విజయవంతంగా నిర్వహించగలిగామని వారు తెలిపారు.

## మాధవరం కాంతారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వంశీ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్:కూకట్ పల్లి బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర నాయకులు కూకట్ పల్లి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి మాధవరం కాంతారావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు డాక్టర్ ఎన్ వంశి రెడ్డి ఆధ్వర్యంలో వివేకానంద నగర్ డివిజన్ నాయకులతో కలిసి పెద్దలు మాధవరం కాంతారావు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం బిజెపి సీనియర్ నాయకులు ఏ గోపాలరావు, భాస్కర్ గౌడ్, వై భాస్కర్ రెడ్డి నరసింహ చారి, రేపన రాజు, కే వేణు ఎన్ కనక, చంద్రం , డి రేణుక , ఎన్ మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మరిన్ని అభివృద్ధి పనులను చేపడతాం

**-కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి**



అమీర్ పేట,మేజర్ న్యూస్: సనత్ నగర్ డివిజనులో ఇప్పటికే ఎన్నో పనులను చేశామని భవిష్యత్తులో మరిన్ని అభివృఎద్ధి పనులను చేపడతామని స్థానిక కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి అన్నారు. రూ. 5. 5లక్షల వ్యయంతో భగత్ సింగ్ పార్కు వద్ద చేపట్టిన సీవరేజీ పైపులైను పనులను ఆమె శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మాజీ మంత్రి, సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సహకారంతో డివిజన్ వాసులకు మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తున్నాం అన్నారు. ఎప్పటికప్పుడు అవసరాలకు అనుగుణంగా అభివృఎద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి,జలమండలి డిజిఎం వంశీ, మేనేజర్ హిందుజా,నాయకులు ఖలీల్, పురుషోత్తం, ఫాజిల్,విష్ణు,నరేందర్ రెడ్డి,సాయి,రవి తదితరులు పాల్గొన్నారు.

## వీధి వ్యాపారులకు అండగా బీఆర్ఎస్ నాయకులు

**లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు పవన్‌కుమార్ గౌడ్**



సీతాఫలమండి, మేజర్ న్యూస్: పొట్ట కూటి కోసం వీధి వ్యాపారం చేసుకుంటున్న కుటుంబాల పట్ల అధికారులు మానవతా కోణంలో ఆలోచన చేయాలని బీఆర్ఎస్ నాయకులు లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్ కోరారు. గాంధీ హాస్పిటల్ వద్ద ఉన్న చిరు వ్యాపారులను ఇటీవల ట్రాఫిక్ పోలీసులు తొలగించడం వారందరూ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు మొరపెట్టుకున్నారు. ఈ విషయంలో వెంటనే వారికి తగు న్యాయం చేయాలని తలసాని సూచన మేరకు నేడు బీఆర్ఎస్ నాయకుల బృందం పవన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం గాంధీ హాస్పిటల్ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ విషయాన్ని వెంటనే సికింద్రాబాద్ డిప్యూటీ కమీషనర్ సమ్మయ్య దృష్టికి తీసుకువెళ్లిన పిదప ఆయన వెంటనే స్పందించి టౌన్ వెండింగ్ కమిటీ సభ్యుల బృందం యూసీడ్, టౌన్ ప్లానింగ్, ట్రాఫిక్, ఎన్ఎపి అధికారులు ఈ ప్రాంతాన్ని సందర్శించారు. ట్రాఫిక్ కు అంతరాయం కలిగించకుండా వారు వ్యాపారం చేసుకునేందుకు మాకు ఎలాంటి ఇబ్బంది లేదని ట్రాఫిక్ అధికారులు చేసిన సూచన మేరకు జీహెచ్ఎంసి అధికారులు తదుపరి టిడబ్ల్యూసి సమావేశంలో తగు విధంగా ఆదేశాలు జారీ చేస్తామని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై కరుణాకర్, ఎన్.ఎ.కె. ఏ.ఈ. సారిక, టౌన్ ప్లానింగ్ అధికారి జగదీష్ లతో పాటు బీఆర్ఎస్ నాయకులు రాజు, శ్రీకాంత్ రెడ్డి, హరా, చారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు,ఐటీ ఉద్యోగుల కోసం ప్రత్యేక యాప్

**శేరిలింగంపల్లి జనసేన పార్టీ ఇంచార్జి కే.మాధవరెడ్డి**



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : తమ చేతిలో ఉన్న స్మార్ట్ ఫోన్ సాయం తోనే ప్రజలు వారి సమస్యలపై తమకు పిర్యాదు చేసి పరిష్కారం పొందవచ్చని శేరిలింగంపల్లి జనసేన పార్టీ ఇంచార్జి కే.మాధవరెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన జనసేన మాధవ రెడ్డి పేరుతో పార్టీ నాయకులతో కలిసి ఆయన కార్యాలయంలో ప్రత్యేక యాప్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాధవ రెడ్డి మాట్లాడుతూ ఈ యాప్ ద్వారా ప్రజలు, ముఖ్యంగా ఐటీ ఉద్యోగులు జనసేన టీమ్తో నేరుగా సంప్రదించి తమ సమస్యలను తెలియజేసి, అవి జనసేన కోర్ టీమ్కు నేరుగా చేరేలా చేయవచ్చని మాధవరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి వులిసి శ్రీనివాసరావు ,హఫీస్పేట్ ప్రధాన కార్యదర్శి నిరంజన్ కుమార్ కొండాపూర్ డివిజన్ అధ్యక్షులుసుధాకర్, కోఆర్డినేషన్,శ్రవణ్ కుమార్,రవి తేజ, పాల్గొన్నారు.

# ఇష్టపూర్వకంగానే నా స్థలాన్ని 'కపిల్' కి విక్రయించా

## • స్థల యజమాని ఎన్. గిరిధర్ రావు • రాజకీయంగా ఓర్వ లేకనే నాపై ఆరోపణలు.. ఆ స్థలాన్ని నా సోదరి కోసం కొనుగోలు చేశా : కపిల్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : నా తండ్రి నుంచి వచ్చిన ఆస్తిని ఇతరులకు విక్రయించడం జరిగిందని, దీనిలో ఏలాంటి రాజకీయ ప్రమేయం గాని, ఒత్తిడులు గాని లేవని డిఫెన్స్ కాలనీకి చెందిన నమ్మల గిరిధర్ రావు స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం ఆయన ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో... సంబంధిత వివరాలను వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ.. నేరేడ్ మెట్ ఢిఫెన్స్ కాలనీలో తన తండ్రి ఎన్. సత్యనారాయణకు 456 ప్లాట్ నెంబర్ లో, 350 గజాల స్థలం ఉందన్నారు. 2015 సంవత్సరంలో తన తండ్రి ఆ స్థలంలో 175 గజాలు నాకు గిఫ్ట్ గాను, తన సోదరుడు ఎన్.జనార్దన్ రావు కుమారుడు ఎన్. గుణవంతురావుకు మరో 175 గజాల స్థలాన్ని గిఫ్ట్ డీడ్ చేశారని చెప్పారు. ఐతే తన తండ్రిని, సోదరుడు ఎన్.జనార్దన్ రావు మోసం చేసి తన తండ్రి పేరుపై ఉన్న కొన్ని ఆస్తులను తీసుకున్నారని తెలిపారు. దీంతో మనస్థాపానికి గురైన తన తండ్రి తన మనుమడుపై చేసిన గిఫ్ట్ డిడ్ క్యాన్సల్ చేస్తూ, 2019 లో నా పేరు మీద 175 గజాల స్థలాన్ని గిఫ్ట్ డిడ్ చేయడం జరిగిందని చెప్పారు. గత కొన్ని సంవత్సరాలుగా నా తమ్ముడు ఆ ఇంటిని ఎలాంటి లావాదేవీ లు జరపకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని తెలిపా రు. ఇటీవల తనకు చెందిన 175 గజాల స్థలాన్ని నేరేడ్ మెట్ మధురానగర్ కు చెందిన కపిల్ కు తన స్థలాన్ని అమ్మడానికి అగ్రిమెంట్ చేశానని చెప్పారు. ఇటీవల కపిల్ అగ్రిమెంట్ చేసు కున్న స్థలాన్ని ఆధీనం లోకి తీసుకునేందుకు, శుభ్రపరచుకు నేందుకు అక్కడికి వచ్చారని తెలిపారు. ఆ స్థలంపై ఎలాంటి అధికారం లేని తన తమ్ముడు వచ్చి తప్పుడు సమాచారంతో పోలీసులకు ఫిర్యాదు చేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేశాడన్నా రు. ఈ స్థలానికి సంబంధించిన పూర్తి డాక్యుమెంట్స్ తనవైపు ఉన్నా, ఎలాంటి స్థల పత్రాలు లేని తన తమ్ముడికి పోలీసులు సహకరించడం విడ్డూరంగా ఉందని వాపోయారు. తన సోదరు డు ఎన్. జనార్దన్ రావు పై ఇటీవల తన తండ్రి అనేక కేసులు పెట్టడం జరిగిందన్నారు. చెప్పారు. నా ఇష్ట పూర్వకంగానే , నాకు చెందిన స్థలాన్ని కపిల్ కి విక్రయించానని గిరిధర్ రావు వెల్లడించారు.

★ **అమ్మితే ఆ స్థలాన్ని నా సోదరి కోసం కొన్నా: కపిల్...** ఇటీవల డిఫెన్స్ కాలనీలో ఎన్. గిరిధర్ రావు వద్ద 175 గజాల స్థలాన్ని కొనుగోలు చేసేందుకు తాను అగ్రిమెంట్ చేసుకోవడం జరిగిందని కపిల్ చెప్పారు. తన సోదరీ కోసం ఆ స్థలాన్ని కొనుగోలు చేశానని, ఇందులో భాగంగా ఆ స్థలాన్ని శుభ్రం చేసుకునేందుకు వెళ్లిన సమయంలో గిరిధర్ రావు సోదరుడు ఎన్. జనార్దన్ రావు వచ్చి అసత్య ఆరోపణలతో తనపై పోలీసులకు ఫిర్యాదు చేశాడని, ఇదంతా రాజకీయంగా ఎదుగుతున్న తనని చూసి ఓర్వలేక చేస్తున్నవేనని ఆ ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు.. ఆ సమయంలో అక్కడ నేను లేనప్పటికీ తనపై ఫిర్యాదు చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఇతని ప్రవర్తన నచ్చకనే ఆయన తండ్రి సత్యనారాయణ రావు ఆయనకు రాసిన గిఫ్ట్ డిడ్ ను కూడా క్యాన్సల్ చేసి, పెద్ద కుమారుడు ఎన్.గిరిజన రావుకు 2019లో గిఫ్ట్ డీల్ చేయడం జరిగిందని చెప్పారు. ఆ 350 గజాల స్థలానికి సంబంధించి ఎలాంటి ఆధారాలు అతని వద్ద లేకున్నా మహిళను అడ్డం పెట్టుకొని అటు పోలీసులను, ఇటు తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని కపిల్ తెలిపారు.

# మాల, మాదిగ, మిగతా 58ఎస్సి కులాలకు ప్రత్యేక పాఠశాలల ఏర్పాటుకు ఉద్యమం

## మందకృష్ణ మాలమహానాడు జాతీయ అధ్యక్షులు. పబ్బతి శ్రీకృష్ణ



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : మాల, మాదిగ ఇతర 58ఎస్సి కులాల విద్యాభి వృఎద్ధికి ప్రత్యేక పాఠశాల ల ఏ ర్పాటుకు మంద కృఎష్ణ మాదిగ ఉద్యమిస్తే తాము భాగస్వాములమవుతామని, మాలమహానాడు జాతీయ, అధ్యక్షులు పబ్బతి శ్రీకృఎష్ణ సూచించారు. శనివారం నాంపల్లి లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ, మాదిగ లు ఏ రాజకీయ పార్టీ లో, ఎలాంటి సంస్థ లో పనిచేస్తున్నా రాష్ట్రం లోనే కాకుండా, దేశ ఎన్నికల్లో బీజేపీ కి మాత్రమే మద్దతుగా నిలుస్తూ, ప్రజలకు ఓట్లు వేసి గెలిపించండి అని పిలువు ఇవ్వడమే కాకుండా, బీజేపీ లాంటి మతోన్మాదుల కాళ్ళు మొక్కిన మందకృఎష్ణ ఏ రకంగా కాంగ్రెస్ పార్టీ ని రెండు మంత్రి పదవులు మాదిగలకు కావాలని అడుగుతున్నా రో మంద కృఎష్ణ ఆత్మ పరిశీలన చేసుకోవాలని, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృఎష్ణ ఏద్దేవా చేశారు. ఇ రేవంత్ రెడ్డి సైతం స్వ లాభం కోసం రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు. ఇది ఏ మాత్రం మంచిది కాదన్నారు. అయన కాంగ్రెస్ నాయకుడీ గా, రాష్ట్ర ముఖ్యమంత్రి గా కాకుండా, కేవలం మాలలను రాజకీయం గానే కాకుండా విద్య, ఉద్యోగ పరంగా శాశ్వతం గా దూరం చేయడానికే కంకణం కట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. . మాలలు ఒక క్రమశిక్షణ తో ప్రతీ రాజకీయ పార్టీ లో పనిచేస్తున్నారని, ఏనాడూ కేవలం మాల కులానికి మాత్రమే వాళ్ళు అంకితం కాలేదని. అలాగైతే మందకృఎష్ణ నాయకుడు గా గుర్తింపు కు నోచుకోకాపోయేవారని, ఇది అక్షర సత్యం అన్నారు. ఇప్పటికైనా డప్పులు చెప్పులు అనే మనువు సృఎష్టించిన వృఎత్తులు వదిలేసి, వాళ్ళ సామజిక వర్గానికి చెందిన మంత్రి చెప్పినట్లు, బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లు ఎస్సి పిల్లలు ప్రధానంగా గ్రామీణ ప్రాంతంలో జీవితం కొనసాగిస్తున్న మాదిగ, మాలలే గాక మిగతా 58కులాల పేద పిల్లలకు ప్రత్యేకంగా పాఠశాలలు ఏర్పాటు చేయాలనీ అప్పుడు వాళ్ళు కూడా మనతో సమానం గా చదువుతారని, చైతన్య మావుతారని. మొత్తం రిజర్వేషన్స్ మాదిగ, మాలలే అనుభవించాలి అని భావించడం అమానవీయమన్నారు. గతం లో 2004ఇచ్చిన తీర్పు లో ఇలాంటి అనేక ప్రత్యామ్నాయ సూచనలు సుప్రీం కోర్టు తెలుగు రాష్టానికి తెలిపిందని గుర్తు చేశారు. రేవంత్ కు చిత్తశుద్ధి ఉంటే వాటిని వెంటనే అమలు చేయాలని ఆతరువాత వర్గీకరణ అంశం పైన మాట్లాడాలని, డిమాండ్ చేశారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుందాం

## • ఆరోగ్యాలను పరిరక్షించుకుందాం • సామాజిక సేవకులు, టి.డీ.పి నాయకులు గద్దె విజయ్‌నేత



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకాలనీలలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా కాలనీల వాసులు ఎప్పటికపుడు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని సమాజిక కార్యకర్త, మల్కాజ్‌గిరి తెలుగుదేశం పార్టీ అడ్‌హాక్ కమిటి సభ్యుడు గద్దె విజయ్‌నేత అన్నారు. సమాజ హతం కోరుతు గత 18 సంవత్సరాలుగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు ముందుకు సాగుతున్నానని సేవా కార్యక్రమాల ద్వారా మానసిక సంతృప్తి అందుతుందన్నారు. సమాజ హితం కోరుతు ప్రతి ఒక్కరు తమకు చేతనైనంతలో సేవా కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని గద్దె విజయ్‌నేత ఆకాంక్షించారు. ముత్తూట్ జార్జ్ ఫౌండేషన్ వారి సహకారంతో గద్దె విజయ్‌నేత ఆధ్వర్యంలో శనివారం వనస్థలిపురం సచివాలయనగర్‌లోని సీనియర్ సిటిజన్స్ ఫోరం భవనంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఉదయం 6.30 గంటల నుండి 9.30 గంటల వరకు నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో కాలనీ వాసులు పొల్గొని వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా కడ్నీ వ్యాధులు, గెండె వ్యాధులు,లివర్, షుగర్, బి.పి పరీక్షలు ఉచితంగా నిర్వహించిన వైద్యులు రిపోర్టులు అందజేసి అవసరమైన వారికి తగిన సూచనలు, సలహాలు చేశారు.

# కార్పొరేటర్ సుజాత నాయక్ ని సన్మానించిన విశ్వేశ్వరాయ కాలనీవాసులు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ విశ్వేశ్వరాయ ఇంజనీర్స్ కాలనీ లో నెలకొన్న రోడ్లు మరియు డ్రైనేజీల సమస్య పరిష్కారం కోసం శనివారం కార్పొరేటర్ సుజాత నాయక్ ని కలిసి వినతి పత్రం ఇచ్చారు. జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ గా ఎన్నికైనందున కాలనీ అసోసియేషన్ తరవున కార్పొరేటర్ ని అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి అమరనాథ్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి ,కోశాధికారి రాహుల్, సాగర్ లు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారం పై సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ ఏఈ తో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కాలనీలో ఎటువంటి సమస్య ఉన్న తన దృఎష్టి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి , కాలనీవాసులు లాల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కృఎష్ణ , ఇలేష్ గౌడ్ , వేమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి , వీరేందర్ రెడ్డి , లట్టుపల్లి రాజశేఖర్ రెడ్డి , రాజు, మహేశ్వర్ రెడ్డి ,శేఖర్ రెడ్డి ,మహేందర్ రెడ్డి ,అశ్వంత్ తదితరులు పాల్గొన్నారు. 7

# ఆదర్శ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్,నిరంతరం ప్రజా సేవ చేస్తూ నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఎమ్మెల్యే గా అభివృఎద్ధి పనులే కాదు నా అన్న వారికి ఎవరు లేకున్నా నేనున్నా అంటూ భరోసా ఇస్తున్న కూకట్ పల్లి నియోజకవర్గ అభివృఎద్ధి ప్రదాత ఎమ్మెల్యే మాధవరం కృఎష్ణారావు లక్ష్మీబాయి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెల్పిన బిఆర్ఎస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా తూముకుంట మున్సిపల్ మాజీ చైర్మన్ కారంగుల రాజేశ్వరరావు, బి ఆర్ యస్ పార్టీ సీనియర్ నాయకులు కంచనపల్లి నాగరాజు తదితరులు తెలిపారు.

# ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

## -బిజెపి మహంకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు



అమీర్ పేట,మేజర్ న్యూస్:ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృఎషి చేయాలని బిజెపి మహంకాళి జిల్లా అధ్యక్షుడు గుండగోని భరత్ గౌడ్ అన్నారు.సనత్ నగర్ నియోజకవర్గానికి చెందిన పలువురు బిజెపి నాయకులు ఆయనను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలను తెలియజేశారు.ఈ సందర్భంగా భరత్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంలో పార్టీ బాధ్యతలను అందిం చింద న్నారు.పార్టీని క్షేత్ర స్థాయిలో పటిష్ట పరచడానికి శక్తివంచన లేకుండా పనిచేస్తా నని చెప్పారు.అందుకు కార్యకర్తలు, నాయకులంతా కలిసి రావాలని కోరారు .సంఘటితమైతేనే విజయాలను సాధించగలమన్నారు.రానున్న జిహెచ్ఎంసీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పని చేద్దామని పిలుపుని చ్చారు.కార్యకర్తలకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆకుల మహేశ్,వై.శ్రీనివాస రావు,సుమన్ కుమార్, సుధాకర్ ముది రాజ్,కుషాల్ కుమార్,శివప్రసాద్,అశ్విని శ్రావణ్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాధవరం కాంతారావు పుట్టిన రోజు వేడుకలు

## పలు సేవా కార్యక్రమాలు చేసిన అభిమానులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి స్వఛభారత్ వ్యవస్థాపకఅధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి, నారాయణ్ పేట్ జిల్లా బిజెపి ఇంచార్జి మాధవరం కాంతారావు పుట్టినరోజు వేడుకలను కమలం పార్టీ శ్రేణులు ఆయన అభిమానులు శనివారం ఘనంగా నిర్వహించారు. బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి శివానంద రిహాబిటేషన్ సెంటర్ నందు రోగులకు ఉచిత పండ్లను కాంతారావు చేతుల మీదుగా పంచిపెట్టారు. అనంతరం ఆయన అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్ కటింగ్ కార్యక్రమంలో కాంతారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ తనపై ఇంతటి ప్రేమా, అభిమానం చూపిస్తున్న కూకట్ పల్లి ప్రజానికానికి, కార్యకర్తలకు, నా అభిమానులకు, ప్రతిఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. మీ అందరి అభిమానం, ఆప్యాయత, పెద్దల ఆశీస్సులు నాపై ఎప్పటికీ ఇలాగే ఉండాలని, కూకట్ పల్లి ప్రజల సంక్షేమం కోసం అన్నివేళలా అందరికీ అందుబాటులో ఉంటాననీ ఈ సందర్భంగా కాంతారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భగవంత్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, రాము, వేణు, బాలనారాయణ, శేఖర్, సన్నీ, సూరిబాబు, గణేష్, లక్ష్మి, లహరి, స్వఛభారత్ సభ్యులు, బిజెపి శ్రేణులు, కాంతారావు అభిమానులు పాల్గొన్నారు.





శ్రీ చైతన్య విద్యాసంస్థలలో నిర్వహించిన హైస్కూల్ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ లో కూకట్ పల్లి శాంతినగర్ బ్రాంచ్ శ్రీ చైతన్య స్కూల్ వాలీబాల్ జట్టు విజేతగా నిలిచి ట్రోఫీని కైవసం చేసుకుంది. హైదర్ నగర్ లో శ్రీ చైతన్య బాయ్స్ హాస్టల్ సమీపంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్ లో 13 జట్లు పాల్గొన్నాయి. ఈ టోర్నమెంట్ లో కూకట్ పల్లి శాంతినగర్ బ్రాంచ్ శ్రీ చైతన్య స్కూల్ వాలీబాల్ జట్టు విజేతగా నిలిచింది. ఈ వాలీబాల్ టోర్నమెంట్ లో తనీష్ బెస్ట్ ఛాంపియన్ గా నిలిచాడు. వాలీబాల్ తో పాటు త్రోబల్, బ్యాడ్మింటన్, రన్నింగ్, షాట్ పుట్ పోటీలను నిర్వహించారు. వాలీబాల్ టోర్నమెంట్ లో విజేతగా నిలిచి కూకట్ పల్లిలోనీ పాఠశాలకు వస్తున్న విజేతలకు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఘన స్వాగతం పలికారు.

## బికెఎస్ గ్రౌండ్‌లో అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పోరేటర్ ఆర్.వి.ఆర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని వనస్థలిపురంలోని బి.కె.ఎస్ గ్రౌండ్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను శనివారం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. అభివృద్ధి పనల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తు పనులు త్వరితగతిన పూర్తయ్యేవిధంగా చూడాలని ఈ సందర్భంగా కార్పోరేటర్ అధికారులకు సూచించారు. కార్యక్ర మంలో కాలనీ వాసులు వీరప్ప, కుంచ సాయికిరణ్‌గౌడ్, సింగిరెడ్డి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శివ భక్తి

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :సాహితీ జిగీష సంస్థ ఆధ్వర్యం లో ఆధ్యాత్మిక ప్రసంగాలు నిర్వహించారు. ఓలేటి పార్వతీశం ; సాగి కమలాకర శర్మ ; టి. గౌరీశంకర్ ; ఆచార్య ఫణీంద్ర; ఎం. దత్తాత్రేయ శర్మ ; డా. మహంతయ్య ; డా. పి. లలిత వాణి శివ తత్త్వం పై ప్రాచీన కవుల దర్శనాన్ని వివరించారు. సాగి కమలాకర శర్మ మాట్లాడుతూ భూమి తత్త్వం ను శివ తత్త్వానికి పోల్చిన తీరు వైజ్ఞానికంగా వుంది. లలిత వాణి మాట్లాడుతూ జ్ఞానం కుండలిని శక్తి కల్సి శివతత్త్వం గా మారే తీరును వివరించారు. భక్తి ప్రభందం శ్రీకాళహస్తి మహత్తును ఆమె వివరించారు. ధూర్జటి శివ తత్త్వాన్ని వివరించారని తెలిపారు. పరమ శివుడు పరమ దయ గలవాడని పేర్కొన్నారు.

# అమరావతి విద్యా సంస్థల ఆధ్వర్యంలో జ్ఞానోదయ పేరుతో వైజ్ఞానిక ప్రదర్శన



సీతాఫలమండి, మేజర్ న్యూస్: అమరావతి విద్యా సంస్థల ఆధ్వర్యంలో జ్ఞానోదయ 2025 లో వివిధ రకాల వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనకు ముఖ్య అతిథిగా డిప్యూటీ ఐ.ఓ.ఎస్. ముషీరాబాద్ స్వరూపరాణి మేడమ్ విచ్చేసి విద్యార్థులు ప్రదర్శించిన పలు రకాల మోడల్స్‌ను వీక్షించి విద్యార్థులను ప్రశంసించారు.

## బీజేపీ నాయకులు మేకల సారంగపాణి పుట్టినరోజు.. వృద్ధ ఆశ్రమంలో పళ్ళు పంపిణీ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బీజేపీ నాయకుడు మేకల సారంగపాణి పుట్టిన రోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో పళ్ళు, భోజనం పంపినీ చేసిన మేకల హర్ష కీర్తి కిరణ్, ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మేకల హర్ష, రాజు సాగర్, బిక్షపతి, సురేష్, గణేష్, సాయి పాల్గొన్నారు.



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : సింగిల్ యూస్ ప్లాస్టిక్ ఉత్పత్తులను, దేశ వ్యాప్తంగా రద్దుకు ఎంపీ లు రాజ్యసభ లో గొంతు విప్పాలి. మైక్రాన్స్ తో సంబంధం లేకుండా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులను దేశవ్యాప్తంగా బ్యాన్ అయ్యేలా రాజ్యసభ లో ప్రస్తావించాలని కోరుతూ, శనివారం హైదరాబాద్ విద్యానగర్లో రాజ్యాసభ సభ్యులు ఆర్ కృష్ణయ్యను కలిసి వినతి పత్రం అందిస్తున్న ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్మెంట్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్సీ హెచ్ రంగయ్య, కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ కన్వీనర్ గిద్దా శ్రీనివాస నాయుడు తదితరులు.

# ఫెర్టిలిటీ అండ్ ప్రెగ్నెన్సీ ది ఇంపాక్ట్ ఆఫ్ థైరాయిడ్ డిజార్డర్స్ ఇన్ ఉమెన్



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : థైరాయిడ్ రుగ్మతలు స్త్రీ సంతానోత్పత్తి మరియు గర్భధారణను గణనీయంగా ప్రభావితం చేస్తాయి. ఈ సందర్భంగా అంకుర హాస్పిటల్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ డాక్టర్ ప్రత్యూష గున్రెడ్డి మాట్లాడుతూ థైరాయిడ్ గ్రంధి జీవక్రియ మరియు పునరుత్పత్తి హార్మోన్లను నియంత్రిస్తుంది మరియు అసమతుల్యత - హైపోథైరాయిడిజం లేదా హైపర్ థైరాయిడిజం - అండోత్సర్గము మరియు ఋతు చక్రాలకు అంతరాయం కలిగిస్తుంది. థైరాయిడ్ రుగ్మతలు మరియు సంతానోత్పత్తి హైపోథైరాయిడిజం, తగినంత హార్మోన్ ఉత్పత్తిని కలిగి ఉంటుంది, ఇది 10-12శాతం భారతీయులను ప్రభావితం చేస్తుంది, మహిళలు మరింత హాని కలిగి ఉంటారు. హైదరాబాద్లో 22శాతం మంది మహిళలు థైరాయిడ్ రుగ్మతలతో బాధపడుతున్నారు. ఈ పరిస్థితి అనోయులేషన్, పెరిగిన పి సి ఓ ఎస్ ప్రమాదం మరియు వంధ్యత్వానికి దారితీస్తుంది. హైపర్ థైరాయిడిజం, తక్కువ సాధారణమైనప్పటికీ (భారతదేశంలో 1-2 శాతం ప్రాబల్యం), క్రమరహిత చక్రాలు మరియు హార్మోన్ల అసమతుల్యతలకు కారణమవుతుంది, దీని వలన గర్భధారణ కష్టమవుతుంది. గ్రేవ్స్ వ్యాధి తరచుగా హైపర్ థైరాయిడిజమ్కు దోహదం చేస్తుంది, హైదరాబాద్ ఆసుపత్రులలో థైరాయిడ్ సంబంధిత కేసులలో 15శాతం హైపర్ థైరాయిడ్గా నమోదవుతుంది. హషిమోటోస్ థైరాయిడిటిస్ వంటి ఆటో ఇమ్యూన్ థైరాయిడ్ రుగ్మతలు థైరాయిడ్ ప్రతిరోధకాలను పెంచుతాయి, అండాశయ పనితీరు మరియు పిండం ఇంప్లాంటేషన్ను ప్రభావితం చేస్తాయి అని అన్నారు.

# మహా మహాశివరాత్రి 2025..

## ప్రపంచ చైతన్యాన్ని మేల్కొల్పడానికి శతాబ్దానికి ఒకసారి జరిగే కార్యక్రమం







హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: పురాతన ఆధ్యాత్మిక సంప్రదాయాలు అరుదైన ఖగోళ దృఎగ్విషయాల అద్భుతమైన కలయికలో, ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది అన్వేషకులు ఫిబ్రవరి 26,న మహా మహాశివరాత్రి 2025ని జరుపు కోను న్నారు. ఈ సంవత్సరం ఆచారం విశిష్టమైనది, భారతదేశంలోని ప్రయాగ్రాజ్లో ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి జరిగే భారీ తీర్థయాత్ర - ప్రతి 144 సంవత్సరాలకు ఒకసారి జరిగే అసాధారణ గ్రహ అమరికతో సమానంగా ఉంటుంది, ఇక్కడ సూర్యుడు, చంద్రుడు, బృఎహస్పతి శని సమకాలీకరించబడి, స్పృఎహ విస్తరణకు అసమానమైన ద్వారం సృఎష్టిస్తుంది. ఈ ప్రపంచ ఆధ్యాత్మిక కార్యక్రమానికి నాయకత్వం వహిస్తూ, నందిజీ మహా మహాశివరాత్రి ప్రపంచ యోగి దినోత్సవాన్ని నిర్వహిస్తారు, ఇది స్పృఎహను పెంచడానికి, నాయకత్వ సామర్థ్యాన్ని అన్లాక్ చేయడానికి ఉన్నత అవగాహన శక్తిని ఉపయోగించుకోవడానికి రూపొందించబడిన ఒక లీనమయ్యే వర్చువల్ అంతర్గత తీర్థయాత్ర. 144 సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ అరుదైన విశ్వ సంఘటనల అమరిక మహా కుంభమేళా ద్వారా విస్తరించబడుతుంది, ఇక్కడ 600+ మిలియన్ల ప్రార్థనలు బృఎహస్పతి గ్రహం యొక్క 12 సంవత్సరాల కక్ష్యలో కలుస్తాయి, ఇది గురువుగా ఉన్నతీకరించబడింది, ఇది చైతన్యం. ఈ మహా మహాశివరాత్రి యొక్క కృఎప యొక్క పరిమాణాన్ని ఎవరైనా తమ అంతర్గత దీపాన్ని వెలిగించడం ద్వారా సక్రియం చేయవచ్చు. మహా కుంభమేళా యొక్క దైవిక నదులలో శుద్ధి, పునరుద్ధరణ స్వస్థత మాదిరిగానే, మనం శివుని తో ఐక్యతలో విలీనం కావడానికి సిద్ధంగా ఉన్నాము. మంచితనం గెలుస్తుంది అని అర్థం వచ్చే తమిళ వ్యక్తీకరణ 'శైవం వెట్రి' అని ప్రపంచ యోగి దినోత్సవం మహాశివరాత్రి మరియు ప్రపంచ జ్ఞానోదయాన్ని పెంపొందించే చేతన సామాజిక వేదిక అయిన క్నేస్ వ్యవస్థాపకుడు నందిజీ అన్నారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా గుర్తించి, 2014లో ఐక్యరాజ్యసమితి ఆమోదించిన మహాశివరాత్రి ప్రపంచ యోగి దినోత్సవం అంతర్జాతీయ యోగా దినోత్సవ లక్ష్యాన్ని జరుపుకుంటుంది - యోగి, శివుడు కావడానికి ఉన్నత చైతన్యాన్ని సాధికారత మరియు సాధించడం. ఈ ప్రపంచ బహుళ-రోజుల వర్చువల్ ఈవెంట్ అందరికీ తెరిచి ఉంటుంది. ఈవెంట్ తేదీలు: 26, 28 ఫిబ్రవరి 2025. ఈ చారిత్రాత్మక అనుభవంలో భాగం కావడానికి, ..లో నమోదు చేసుకోండి.

# భద్రత కోసమే ట్రాఫిక్ నిబంధనలు... తప్పక పాటించడండి

## • ట్రాఫిక్ డీసిపి రాహుల్ హెగ్డే • ట్రాఫిక్ జాం సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోండి - సీఎన్.రెడ్డి



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. రోడ్లపై వాహనాలు డ్రైవింగ్ చేస్తున్నవారు వెనకాల కూర్చున్న వారి కుటుంబ సభ్యుల భద్రత కోసమే పోలీసు శాఖ ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు పరుస్తుంది, ఈ రూల్స్‌ను ప్రతీ వాహనదారుడు తప్పక పాటిం చాల్సిన అవసరం ఎంతైనా ఉందని హైదరా బాద్ ట్రాఫిక్ 1డీసిపి రాహుల్ హెగ్డే (ఐపీఎస్) ప్రజలకు సూచించారు. హెల్మెట్ ధరించని ద్వీచక్ర వాహనదారులకు యంగ్ ఇండియా, హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ సయూక్తంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో డీసిపి రాహుల్ హెగ్డే మాట్లాడుతూ హెల్మెట్ పెట్టుకోకుండా వాహనం నడుపుతూ రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడుతున్న వారి సంఖ్య ఎక్కవగా ఉంటుందన్న వాస్తవాన్ని ప్రతీ ఒక్క వాహదారుడు గుర్తు చేసుకోవాలని సూచిస్తు హెల్మెట్ పెట్టుకున్న వారు గాయాలతో బయట పడుతున్న సందర్భాన్ని డీసిపి గుర్తు చేశారు. ఒత్తిడిలు అని కాకుండా తమకు తమ కుటుంబ సభ్యుల భద్రత కోసమే రూల్స్‌ను కఠినంగా అమలు పరుస్తున్నారన్న వాస్తవాన్ని గ్రహించి ప్రతీ డ్రైవర్ నిబంధనలను పాటించి ట్రాపిక్ పోలీసులకు సహకరించాలని అక్కడ ఉన్న వాహనదారులకు సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ , హెల్మెట్ ధరించడం ,సమయానికి ఇన్సురెన్స్ రిన్యూవల్ అలాగే సిగ్నల్స్ వద్ద ఉన్న నిభందనలు పాటించడం డ్రైవింగ్ చేస్తున్న ప్రతీ వాహనదారుడి కనీస బాధ్యత అని డీసిపి ప్రజలకు సూచించారు. స్థానిక కార్పొరేటర్ సీఎన్. రెడ్డి మాట్లాడుతూ పెద ప్రజలు ఎక్కువ శాతం నివసిస్తున్న రహ్మత్‌నగర్ డివిజన్‌లో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించడంపై హర్షం వ్యక్తం చేశారు.ట్రాఫిక్ పోలీసులు సూచిస్తున్న నిబంధ నలను పాటిస్తు ద్వీచక్ర వాహనం నడుపుతున్న వారు తప్పక హెల్మెట్ ధరించాలని ప్రజలకు సూచించారు. రహ్మత్‌నగర్ కూడలిలో రోజురోజుకు ట్రాపిక్ సమస్య తీవ్రంగా ఉంటుంది. ముఖ్యంగా ఉదయం సాయంత్రం ట్రాఫిక్ జాం కారణంగా మహిళలు, చిన్న పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. ఈ సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎన్.రెడ్డి డీసిపికి విజ్ఞప్తి చేశారు. అనంతరం యంగ్ ఇండియా సౌజన్యంతో డీసిపి రాహుల్ హెగ్డే, సీఎన్.రెడ్డి చేతుల మీదుగా ద్వీచక్ర వాహనదారుల కు ఉచితంగా హెల్మెట్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసిపి హరి ప్రసాద్, ఎస్ఆర్‌నగర్ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ సైదులు, ఎస్సైలు, ట్రాఫిక్ శాఖ సిబ్బంది, యంగ్ ఇండియా ప్రతినిధులు పూర్ణిమ సరఫ్, సీమ అగర్వాల్, స్మరన్ కేజ్రివాల్, అశ్విన్ అగర్వాల్, సిటి సెక్యూరిటీ కౌన్సిల్ ప్రతినిధులు మహ్మద్ నిజాముద్దీన్, రాజశేఖర్ రెడ్డి, స్థానిక కాంగ్రేస్ పార్టీ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నపూర్ణ కేంద్రాల పునరుద్ధరణకు చర్యలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):హైదరాబాద్ మహానగరంలో కనీస వసతుల, భోజన పరిస్థితిపై పరిశీలించేందుకు జీహెచ్ఎంసీ కమిషనర్ ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేసారు. ఇట్టి కమిటీలో జిహెచ్ఎంసి చీఫ్ ఇంజనీర్ భాస్కర్ రెడ్డి హెడ్ గా, అడిషనల్ కమీషనర్లు పంకజ (హెల్త్), వేణుగోపాల్ రెడ్డి (అడ్వర్టైజ్మెంట్) సభ్యులు గా నియమించారు. కమిషనర్ ఆదేశాల మేరకు ఈ కమిటీ సెక్రటేరియట్ వెనుక భాగంలో మింట్ కాంపౌండ్ లక్డికాపూల్ వద్ద శనివారం అన్నపూర్ణ కేంద్రాలను సందర్శించి అక్కడ ఉన్న కనీస వసతులు భోజన పరిమాణం నాణ్యతను పరిశీలించారు. అన్నపూర్ణ కేంద్రాలు నిరుపేదలకు ఉపయోగపడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకున్న నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయం మేరకు జిహెచ్ఎంసి వ్యాప్తంగా ఉన్న రూ. 5/- లకే అన్నపూర్ణ భోజనం నిరుపేదలకు వర ప్రసాదంగా మారిందని భావించిన రాష్ట్ర ప్రభుత్వం అన్నపూర్ణ కేంద్రాల ఆధునీకరణకు చర్యలు చేపట్టింది. కనీస వసతులతో పాటు పౌష్టికాహారం అందించేందుకు జిహెచ్ఎంసి ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ... కమిషనర్ ఆదేశాల మేరకు తాను కమిటీ సభ్యులు శనివారం మింట్ కాంపౌండ్, లక్డికాపూల్ సమీపంలోని అన్నపూర్ణ క్యాంటీన్ల స్థితి, ఆహార నాణ్యత ను తెలుసుకోవడానికి అకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. లక్డికాపూల్ వద్ద గల అన్నపూర్ణ క్యాంటీన్ లో భోజనం చేసి నాణ్యత బాగుందని సంతృప్తిని వ్యక్తం చేశారు. క్యాంటీన్ల పరిస్థితిని పరిశీలించి, రెండు ప్రదేశాలలో మరమ్మతులు చేపట్టాలని కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. జీహెచ్ఎంసీ ప్రాంతంలోని వివిధ ప్రదేశాలలో క్యాంటీన్ల స్థితిని నివేదించడానికి కమిటీ ఇంజనీర్ల బృందాన్ని నియమిస్తున్నట్లు వివరించారు..


## చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేశాయి - ఇన్స్‌పెక్టర్ నర్సింగరావు ఘనంగా వరల్డ్ థింకింగ్ డే (బెడెన్ పావెల్ జయంతి)






హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : తన చిన్ననాటి జ్ఞపకాలను గుర్తు చేశాయని రాంగోపాల్పేట్ పోలీస్ ఇన్స్పెక్టర్ నర్సింగరావు అన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకుల జయంతి సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా జరువుకునే థింకింగ్ డే ( ఆలోచనా దినోత్సవాన్ని ) జరువుకుంటారు. అందులో భాగంగా శనివారం సికింద్రాబాద్ సర్దార్ పటేల్ రోడ్డులోని భారత్ స్కౌట్స్ ఆండ్ గైడ్స్ సికింద్రాబాద్ జిల్లా కార్యలయంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయి బెడెన్ పౌవెల్, లేడి బెడెన్ పొవెల్ చిత్రపటాలకు వుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణలో చిన్ననాటి నుండి క్రమశిక్షణను అలవరచడం ఏంతో అభినందనీయమని, చిన్ననాటి నుండి క్రమశిక్షణతో ఉంటే భవిష్యత్తులో పెద్దవారైన తరువాత మంచిగా ఉంటూ పోలీసులకు పని తక్కువ చేసిన వారవుతారని, ఇలాంటి వాటిలో తమ పిల్లలను చేర్చి వారిని మరింత మంచి పౌరులుగా మారే విదంగా తల్లిదండ్రులు చూడాలని ఆకాంక్షించారు. అంతకు ముందు జిల్లా అధ్యక్షులు మాధవరావు మాట్లాడుతూ... స్కౌట్ వ్యవస్థాపకులు చూపిన మార్గంలో, స్కౌట్ మాస్టర్లు, గైడ్ క్యాప్టెన్లు, తల్లిదండ్రుల దిశా నిర్దేశంలో పయనించి స్కౌట్స్, గైడ్స్ భవిష్యత్తులో ముందుకు సాగాలని పిలువునిచ్చారు. అనంతరంస్కౌట్స్ గైడ్స్ నిర్వహించిన సాంస్కృఎతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఉదయం నుంచి విద్యార్థులకు నిర్వహించిన వివిధ రకాల పోటీలలో విజేతలకు, ఇటీవల తమిళనాడు తిరిచిరాపల్లిలో నిర్వహించిన డైమండ్ జూబ్లి జాంబోరీలో జిల్లా నుంచి పాల్గొని తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించిన స్కౌట్స్, గైడ్స్, రోవర్స్, రేంజర్లను అభినందిస్తూ ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమలో ఏఎస్సై సాంబ నాయక్, డాక్టర్ గీతా, దక్షిణ మధ్య రైల్వే పీఆర్ఓ రాజేష్, జిల్లా ఛీఫ్ కమీషనర్ కేవి దేవ్ థత్, జిల్లా కార్యదర్శి రమేష్ చందర్, కోశాధికారి రాజశేఖర్ రేడ్డి ఉపాధ్యక్షులు మనోజ్కుమార్, ట్రైనింగ్ కమీషనర్ విజయభాస్కర్, ఆర్గనైజింగ్ కమీషనర్లు గౌరీనాథ్ సంగీతా పాం డే. కమీషనర్లు డాక్టర్ ఎంహెచ్ భతేనా. రాజేశ్వరి, విష్ణు ప్రసాద్. పలువురు స్కౌట్ మాస్టర్లు, గైడ్ క్యాప్టెన్లు, స్కౌట్స్, గైడ్స్, రోవర్స్, రేంజర్స్ పాల్గొన్నారు.

## రేతిబౌలి-అత్తాపూర్ టిప్పర్ లారీ అసోసియేషన్ అధ్యక్షులుగా జమాల్‌పూర్ బందూలాల్ ఎన్నిక



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రేతిబౌలి-అత్తాపూర్ టిప్పర్స్ లారీ అసోసియేషన్‌కు నూతనంగా ఏన్నిక జరిగింది. ఈ ఏన్నికల్లో అసోసియేషన్ అధ్యక్షులుగా జమాల్‌పూర్ బందూలాల్ ఏకగ్రీవంగా ఏన్నికకాగా, ప్రధాన కార్యదర్శిగా నసీర్ అహ్మద్,కోశాధికారిగా వేంకటేష్‌లు ఏన్నికయ్యారు. ఈ మేరకు శనివారం అసోసియేషన్ కార్యాలయంలో నూతన కార్యవర్గం ప్రతినిధులందరిని,పలువురు టిప్పర్ లారీ యాజమానులు,డ్రైవర్లు, కార్మికులు విచ్చేసి, వారిని ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. అనంతరం అసోసియేషన్ నూతన అధ్యక్షులు జమాల్‌పూర్ బందూలాల్ మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా ఈ ప్రాంతంలో సుమారు వేయ్యి మందిదాకా,ఇదే వ్యాపారంమీద బ్రతుకు జీవనం కొనసాగిస్తున్నారని, టిప్పర్ లారీ యాజమానులు,డ్రైవర్లు, కార్మికులు సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి,తనవంతు సహకారం అందజేస్తానని,తనను అసోసియేషన్ అధ్యక్షులుగా ఏన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నూతన అధ్యక్షులు జమాల్‌పూర్ బందూలాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం పేర్లను ప్రకటించారు. అసోసియేషన్ అధ్యక్షులుగా జమాల్‌పూర్ బందూలాల్,ప్రధాన కార్యదర్శిగా నసీర్ అహ్మద్, కోశాధికారిగా వెంకటేష్,కార్యదర్శిగా ముక్తార్ భాయ్, ఉపాధ్యక్షులుగా ఖయ్యుమ్ భాయ్,వైస్ జనరల్ సెక్రెటరిగా భాస్కర్,బి.ఎన్.ఆర్,సీనియర్ అద్వయిజర్‌గా హనీఫ్ ఖాన్, సలహాదారులుగా యాసీన్ భాయ్, కార్యవర్గ సభ్యులుగా అస్లాం షరీఫ్,ఖాజా భాయ్ ఎస్.కె.,ఆమీర్ మూస్,బద్రు నాయక్,వినోద్ కె.ఆర్.ఆర్., హసన్ భాయ్,మొఘల్,అంజద్,ఎంఎంఎస్, ఫెరోజ్ ఖాన్,సాజీద్ భాయ్,సర్వర్ భాయ్,ఎం.పి.యూరి భాయ్‌లు ఏన్నికైనట్లు అసోసియేషన్ అధ్యక్షులు జమాల్‌పూర్ బందూలాల్ తెలిపారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృఎద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృఎషి చేస్తానని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు.శనివారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గులమోహర్ పార్క్ కాలనీ, నేతాజీ నగర్, గోపన్ పల్లిలో రూ.83 లక్షల 80 వేల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందించే నిధులతో పాటు సీఎస్ఆర్ సహకారంతో రహదారుల నిర్మాణానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని చెప్పారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు. కాలనీలు, బస్తీలను చిత్తశుద్ధితో అభివృఎద్ధి చేస్తున్నామని అన్నారు. శేరిలింగంపల్లిని ఆదర్శవం తంగా తీర్చిదిద్దేందుకు కృఎషి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్యాన్సర్ పేషెంట్స్ కోసం ఆంకో న్యూట్రిషన్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించిన, మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్




హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): క్యాన్సర్ చికిత్సలో పౌష్టికాహార ప్రాధాన్యతను గుర్తించి, ప్రతి రోగికి వారి వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా పోషకాహార మార్గదర్శకత్వం అందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. సరైన పోషకాహారం, క్యాన్సర్ చికిత్సల ఫలితాల ను మెరుగుపరచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. క్యాన్సర్ చికిత్సలు కొన్ని నెలల నుండి సంవత్సరాల పాటు కొనసాగుతాయి, చాలా క్యాన్సర్ చికిత్సలు దుష్ప్రభావాలు కలిగిస్తాయి. నోటి వుండ్లు,ఆకలి లేకపోవడం, అలసట, వికారం, వాంతులు, రుచి కోల్పోవడం మొదలైన దుష్ప్రభావాలను కలుగజేస్తాయి. ఇటువంటి దుష్ప్రభావాల వల్ల సరిగా ఆహారం తీసుకోలేక పోవచ్చు, తీసుకున్న ఆహారంలోని పోషకాలు శరీరం గ్రహించ లేక పోవచ్చు. క్యాన్సర్ కణాలను నాశనం చేయడానికి రూపొందించిన శక్తివంతమైన మందులు, చికిత్సా విధానాలను తట్టుకోవడానికి శరీరానికి సరైన పోషకాహారం అవసరం. పేషెంట్స్ తీసుకుంటున్న చికిత్సా విధానానికి, ఎదుర్కొంటున్న దుష్ప్రభావాలకు, శరీరానికి తగినట్లుగా ప్రత్యేకంగా రూపొందించబడిన ఆహార ప్రణాళిక ద్వారా కావాల్సిన పోషకాహారం పొందవచ్చు. ఇటువంటి పోషకాహారం క్యాన్సర్ చికిత్స సమయంలో బలంగా ఉండడానికి దుష్ప్రభావాలను నియంత్రించడంలో కూడా మంచి ఆహారం సహాయం చేస్తుంది. సరైన ఆహారం క్యాన్సర్ చికిత్సను కొనసాగించడానికి మరింత శక్తితో బలంగా ఉండటానికి సహాయపడుతుంది, చికిత్స విజయానికి కీలకం. ఆంకో న్యూట్రిషన్ ప్రోగ్రామ్ మా డైటీషియన్ మీ క్యాన్సర్ రకం, చికిత్స రకం, మీ ప్రస్తుత శారీరక వైద్య పరిస్థితి అనుగుణంగా క్యాన్సర్ చికిత్సలను తట్టుకొని, త్వరగా కోలుకోవడానికి శరీరానికి ఉపయోగపడేలా రూపొందించబడతాయి. రోజువారీ పోషకాహార అవసరాల ఆధారంగా,తయారీ విధానాలతో పాటు భోజన ప్రణాళిక అందించబడుతుంది. తగిన పోషకాహారం తీసుకోవడం వలన శస్త్రచికిత్స కీమోథెరపీ వంటి క్యాన్సర్ చికిత్సల తర్వాత బరువు తగ్గకుండా ఉండేందుకు, త్వరగా కోలుకోవడానికి సహాయపడుతుంది. కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ అమిత్ జోత్వాని ఈ కార్యక్రమం పై మాట్లాడుతూ, క్యాన్సర్ చికిత్స కేవలం వ్యాధిని నయం చేయడం మాత్రమే కాదు; రోగులు త్వరగా కోలుకోవడం, వారి శక్తిని తిరిగి పొందడం ఎంతో ముఖ్యం. పోషకాహారం ఈ ప్రయాణంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఆంకో న్యూట్రిషన్ ప్రోగ్రామ్ ద్వారా మేము రోగుల సంపూర్ణ ఆరోగ్య సంరక్షణకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవంలో డాక్టర్ ప్రశాంత్ రెడ్డి (కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్), డాక్టర్ సరిత శ్రీవాస్తవ (మెడికల్, హీమటో ఆంకాలజిస్ట్), డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ శ్రీరామ్, డాక్టర్ రఘుకాంత్ (పల్మనాలజిస్ట్), డాక్టర్ శ్రీలత (న్యూట్రిషనిస్టు, డైటీషియన్) సెంటర్ హెడ్ సువంకర్ పాల్గొన్నారు.

# ప్రగతినగర్‌లో కన్వర్జెన్స్ 2కె25 వార్షిక సాంకేతికోత్సవం ప్రారంభం



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రగతినగర్ వివిఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ వివిఎన్ఆర్వి జియేట్ ప్రాంగణంలో కన్వర్జెన్స్ 2కె25 పేరిట వార్షిక సాంకేతికోత్సవం ప్రారంభమైంది. రెండు రోజుల పాటు జరగనున్న ఈ వేడుక ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థలో మెటీరియల్స్ అండ్ స్ట్రాటెజిక్ ఇనిషియేటివ్స్ విభాగ ఉపాధ్యక్షులు డా. సి. వి. ఎస్. కిరణ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజినీరింగ్ రంగంలో భారతదేశంలో పురోగతి ఉన్నా కానీ ఇతర దేశాల మీద కొన్ని విడిభాగాలకైనా ఆధారపడక తప్పని పరిస్థితి ఉంటే ఆత్మనిర్భరత సాధించలేమని తెలిపారు. ఉత్పత్తిరంగ సమగ్రాభివృద్ధికి తయారీకి సంబంధించిన పద్ధతులు, ముడిసరుకులు, విడిభాగాలు అన్నీ కూడా భారతదేశంలోనే తయారు చేసుకుంటేనే పరిపూర్ణత సాధ్యమని, దేశ సాంకేతిక స్వయంసమృద్ధికి ఇది ఎంతో అవశ్యమని అభిప్రాయపడ్డారు. నవతరం ఉత్పత్తి రంగంలోకి అడుగిడే ఈ సమయంలో డిజిటల్ మాన్యుఫాక్చరింగ్, అడిటివ్ మాన్యుఫాక్చరింగ్, సర్క్యులర్ మాన్యుఫాక్చరింగ్‌లతో సహా స్పేస్ మాన్యుఫాక్చరింగ్ మీద కూడా మెకానికల్ ఇంజినీరింగ్, ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజినీరింగ్ వంటి రంగాలకు తగిన పెద్దపీట వేసే లాంటి విద్యాసంస్థలు, విద్యార్థులు దృష్టి సారించవలసిన అవసరముందని ఆయన చెప్పారు. పారిశ్రామికరంగానికీ విద్యారంగానికీ మధ్య ఉన్న ఎడం తగ్గించే చర్యలు, విధానాలతో మాత్రమే చైనా వంటి దేశాలతో పోటీపడే స్థాయిని అందుకోగలమని శాస్త్రసాంకేతిక రంగాల అభివృద్ధికి కళారంగం కూడా చేతులు కలపాలని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా విజ్ఞానజ్యోతి ప్రధాన కార్యదర్శి కోడె దుర్గాప్రసాద్ మాట్లాడుతూ డా శుభానందరావు నిరంతరం పరిశోధనాభివృద్ధిని గురించి, సంస్థ సాంకేతికాభివృద్ధిని గురించి ఆలోచించేవారని, కన్వర్జెన్స్ పేరిట జరుగుతున్న సాంకేతికోత్సవం సందర్భంగా కళాశాలలోని విద్యార్థులు, అధ్యాపకులు ఆయన దార్శనికత నుంచి ప్రేరణ పొందాలని అన్నారు.విజ్ఞానజ్యోతి సంస్థ పూర్వాధ్యక్షులు డి.ఎన్. రావు మాట్లాడుతూ మార్పు నిరంతర ప్రక్రియ మాత్రమే కాదని, శరవేగంగా జరుగుతున్న మార్పుని విజ్ఞానజ్యోతి గుర్తించటమే కాక తదనుగుణంగా తమ విద్యార్థులని పర్యావరణ స్పృహతో భవిష్యత్తుకు సన్నద్ధం చేస్తున్నదని స్పష్టం చేసారు. విద్యార్థి పురోగతి డీన్ ఆచార్య డా వై. పద్మశాయి మాట్లాడుతూ ఈ రెండు రోజుల్లో 18 కార్యశాలలు, వివిధ పోటీలు, పరిశోధనాపత్ర సమర్పణ, హ్యాకథాన్లతో సహా సామాజికస్పృహతో కళాశాలలోని ఎన్ఎస్ఎస్, వివిఎస్ఆర్ స్టూడెంట్ ఫోర్స్, విజ్ఞానజ్యోతి సాహితీవనం సంయుక్తంగా సారథి పేరిట జరుగున్న కార్యక్రమాలకి కన్వర్జెన్స్ 2కె25లో వేదిక కానుందని, తమ కళాశాల నుంచే కాక నగరంలోని వివిధ కళాశాలల విద్యార్థులు కలిపి సుమారు 1500 మంది విద్యార్థులు ఈ వేడుకలో భాగం కానున్నారని తెలిపారు. కళాశాల ప్రధానాధ్యక్షులు ఆచార్య డా సి. డి. నాయుడు, సంచాలకులు డా బి. చెన్నకేశవరావు, విజ్ఞానజ్యోతి సభ్యులు కె. హరిశ్చంద్రప్రసాద్ మాట్లాడుతూ సాంకేతికోత్సవంలోని వివిధ కార్యక్రమాల ద్వారా వ్యక్తిగతంగానూ, శాస్త్రవిజ్ఞానంలోనూ అభివృద్ధి సాధించే విధంగా విద్యార్థులు క్రియాశీలంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలో కళాశాలలోని నృత్య తరంగ్ విద్యార్థి కూటమి సభ్యులు శాస్త్రీయ నృత్య ప్రదర్శనతో ఆహూతులకు స్వాగతం పలికారు.

## విద్యుత్ బకాయిదారులు పెండింగ్ బిల్లులను చెల్లించి విద్యుత్ సంస్థకు సహకరించండి- డివిజనల్ ఇంజినీర్ టి. సుధీర్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్. హైదరాబాద్ సిటీ-7 మెహిదీపట్నం డివిజన్ ఆపరేషన్ పరిధిలోగల 10 విద్యుత్ సెక్షన్లలో పరిధిలో విద్యుత్ పెండింగ్ బిల్లులను చెల్లించలేని విద్యుత్ వినియోగదారులు సత్వరమే పాత బకాయిలను చెల్లించి, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ జ్యోతి పథకంలో తగిన లబ్ధి పొంది,200 యూనిట్లలోపు విద్యుత్‌ను ఉచితంగా పొందేందుకు పూర్తి అవకాశం ఉందని మెహిదీపట్నం డివిజన్ సిటీ-7 డివిజనల్ ఇంజినీర్ టి. సుధీర్ కోరారు. శనివారం డి.ఈ. టి. సుధీర్ మాసబ్‌ట్యాంక్ విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజినీర్,సిబ్బందితోకల్సి హుమాయున్‌నగర్‌లోని పలు బస్తీల్లో తిరిగి, ఐదు,ఆరు నెలలవరకు బిల్లులు చెల్లించలేని విద్యుత్ వినియోగదారుల ఇళ్ళకువెళ్ళి,పెండింగ్ బకాయి బిల్లులను చెల్లించి, విద్యుత్ సంస్థకు సహకరించాలని ఆయన కోరారు. విద్యుత్ డివిజన్‌లోని రేతిబౌలి,మాసబ్‌ట్యాంక్,మెహిదీపట్నం, సూర్యనగర్, లంగర్‌హౌజ్,గోల్కొండ,షేక్‌పేట్,ఏ.సి.గార్డ్స్,విజయనగర్‌కాలనీ, ఆసిఫ్‌నగర్ విద్యుత్ సెక్షన్ల పరిధిలో పెండింగ్ బకాయిలు ఉన్న విద్యుత్ వినియోగదారులు తమ పాత బకాయిలను



ఫిబ్రవరి,28వ తేదిలోపు బిల్లులను చెల్లించాలని ఆయన కోరారు. విద్యుత్ వినియోగగారులందరు తమ బిల్లులను సకాలంలో నిర్ణీత సమయంలో చెల్లిస్తే, విద్యుత్ సంస్థకు సహకరించినట్లు అవుతుందని, తాము విద్యుత్ ను సరఫరా చేస్తున్నా మని, విద్యుత్‌ను వినియోగిస్తున్న వినియోగ దారులుకూడా తమ బాధ్యతను నిర్వర్తించవల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. పాత బకాయిలు చెల్లించలేని వారి విద్యుత్ కనెక్షన్లను తోల గించవల్సి వస్తోందని, విద్యుత్ వినియోగ దారులు ఇకనైన మానవతా. దృక్పథంతో స్పందిం చి,తమ పాత బకాయి లను చెల్లించి,విద్యుత్ సంస్థ ను, తమ సిబ్బందికి సహకరించాలని డి.ఈ. టి. సుధీర్ కోరారు.

# మీషో క్రియేటర్ మార్కెట్‌ప్లేస్ విస్తరణ: 14.5 మిలియన్ల వినియోగదారులు, 21,000 ఇన్‌ఫ్లుయెన్సర్లు

సోమాజిగూడ/ మేజర్ న్యూస్ : భారతదేశంలో ఇన్ఫ్లుయెన్సర్-ఆధారిత షాపింగ్ను ముందుకు తీసుకెళ్తూ, మీషో దేశంలోనే అతిపెద్ద క్రియేటర్ మార్కెట్ప్లేస్లలో ఒకదాన్ని ఏర్పాటు చేసింది. మొదటి సంవత్సరంలోనే 14.5 మిలియన్ల వినియోగదారులను చేరుకున్న ఈ ప్లాట్ఫాం, 21,000కిపైగా ఇన్ఫ్లుయెన్సర్లతో భాగస్వామ్యం ఏర్పరచుకుంది.మీషో క్రియేటర్ క్లబ్, వీడియో ఫైండ్స్, లైవ్ షాప్ వంటి కొత్త ఫీచర్లతో, టైర్ 3, టైర్ 4 నగరాల ఇన్ఫ్లుయెన్సర్లకు ఆదాయ అవకాశాలు కల్పిస్తూ, వినియోగదారులకు ఇంటరాక్టివ్ షాపింగ్ అనుభవాన్ని అందిస్తోంది. మీషో మానిటైజేషన్ కంటెంట్ కామర్స్ జనరల్ మేనేజర్ ప్రసన్న అరుణాచలం, సృష్టికర్తలు, విక్రేతలు, వినియోగదారులను అనుసంధానిస్తూ, ఇన్ఫ్లుయెన్సర్ నేతృత్వంలోని ఈ-కామర్స్లో మీషో ముందంజలో ఉంది అన్నారు.ఈ వ్యూహం మహిళల దుస్తులు, ఆభరణాలు, గృహాలంకరణ, పిల్లల వస్త్రాలు, బ్యూటీ వ్యక్తిగత సంరక్షణ తదితర వర్గాల్లో 10 రెట్లు వృద్ధిని సాధించిందని సంస్థ వెల్లడించింది.



శ్రీ శ్యామ ఫాల్గుణ 5'వ మహోత్సవం అత్తాపూర్ లోని ఎస్.ఎన్.సి కన్వెన్షన్ హాల్లో లఖదతర్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్యాం బాబ ఆశీస్సులతో భగవాన్ శ్రీ రాముని భక్తి పార్వస్వమైన భజన కీర్తనలతో పెద్ద ఎత్తున తెల్లవారుజామున వరకు భజన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లఖదతర్ కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు ఈ భజన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని శ్యామ్ బాబ దివ్యదర్శనమును ఆశీర్వాదములు తీసుకున్నారు. వారి ఆహ్వానాన్ని మన్నించి భజన కార్యక్రమంలో పాల్గొన్నందుకు కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఘనంగా సన్మానించారు.

# శ్రీ శ్రీ శ్రీ దాసాంజనేయ స్వామి సహిత మల్లికార్జున స్వామి వార్షికోత్సవ వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్, దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట ఇంద్రమ్మ కాలనీ లో దాసాంజనేయ స్వామి సహిత మల్లికార్జున స్వామి దేవాలయంలో పూజా కార్యక్రమాలు సంస్కృతి కార్యక్రమాలు జరిగాయి. పూజా కార్యక్రమాలు గణపతి పూజ, రక్షాబంధన్ పూజ 108 కళాశాలతో అభిషేక విశేష ఆకు పూజ కార్యక్రమం మరియు హోమం నిర్వహించారు. అనంతరం మానస స్కూల్ ఆఫ్ డాన్స్ కూచిపూడి నృత్యం ఇందిరమ్మ కాలనీ పిల్లలచే సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. మధ్యాహ్నం గంటలకు మహా అన్నదాన కార్యక్రమం అనంతరం స్వామివారి పల్లకి సేవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ నాయకులు శంబిపూర్ కృష్ణ ,బిజెపి సీనియర్ నాయకులు ఎస్ మల్లారెడ్డి , బిఆర్ఎస్ నాయకులు, బి .బుచ్చిరెడ్డి , పి. విష్ణువర్ధన్ రెడ్డి , సురేందర్ రెడ్డి, ఆకుల.బాబు గారు,బిజెపి నాయకులు పిసరి కృష్ణారెడ్డి , ప్రభాకర్ రెడ్డి , సీతారాం గారు, ఆర్ఎస్ఎస్ లక్ష్మారెడ్డి , కెపిహెచ్బి నటరాజ్ కుమార్ స్వామి, కాలనీ, నాయకులు సోమరాజు, కామేష్, జంగం శివకుమార్, పి. వంశీ కృష్ణ,యోగి,బాబీ,భూషణ్, తాతారావు, గోపాల్,అశోక్,సూర్య చంద్రరావు , సుబ్బమ్మ, హేమలత, ఏ శీను, సంతోష్, లక్మ రెడ్డి, కాలనీ వాసులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ నగర అభివృద్ధిని కాంగ్రెస్ విస్మరించింది

● ప్రాతినిధ్యం లేక పోవడం వల్లనే నిధులు ఇవ్వడం లేదు ● ప్రభుత్వాన్ని నిలదీస్తాం - ప్రజలకు న్యాయం చేస్తాం ● ఎల్బీనగర్ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతాం ● నూతన డ్రైనేజీ పనుల శంకుస్థాపనలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃహైదరాబా నగర అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరిచిందని, నగరంలో కాంగ్రెస్ పార్టీకి ప్రాతినిధ్యం లేక పోవడం మూలంగానే నగర అభివృద్ధికి నిధులు కెటాయించడం లేదని ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆరోపించారు. గత జిహెచ్ఎమ్‌సి పాలనలో నగర అభివృద్ధికి నిధులు వచ్చేవని, నేడు నిధులు రాక నగర అభివృద్ధి కుంటు పడుతుందన్నారు. నగరంలో ఎప్పటికపుడు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని అందుకోసం నిధులు కావాలన్నారు. ఇదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిధుల మంజూరులో నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వాన్ని నిలదీసి ప్రజలకు న్యాయం చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్ క్రాంతి యువజన సంఘం వద్ద దాదాపు 25 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన నూతన డ్రైనేజీ పనులకు ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఆరోగ్య సమస్యలు ఉన్నప్పటికి, నియోజకవర్గం అభివృద్ధి పనుల్లో ఎలాంటి ఆటంకం లేకుండా అధికారులతో నిత్యం ఫోన్‌లో మాట్లాడి పనులను ముందుకు నడిపించానన్నారు. 118 జి.ఓ విషయంలో ప్రజలు ఎలాంటి ఆంధోళన చెందాల్సిన అవసరం లేదని హామీఇచ్చారు. నియోజకవర్గం అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బా.రా.స అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, అనిల్‌చౌదరి, మాధవరం నర్సింహ్మారావు, సుమన్‌గౌడ్, నక్క వెంకట్‌స్వామి యాదవ్, ముద్దగౌని సతీష్‌గౌడ్, గడ్డం మల్లేష్‌గౌడ్, పారంద జగ్‌మోహన్, గంగం శివశంకర్, సతీష్‌చౌదరి, అర్జున్‌గౌడ్, మనోజ్ గౌరిశెట్టి, కొంగరి నరేష్, యంజాల బిక్షపతి, గంగం రాజు, పారంద స్వామి, కాజా శ్రీనివాస్, పి. కృష్ణ, గడ్డం రాజుగౌడ్, బోయపల్లి శ్రీకాంత్, టిఆర్ఎస్‌వి మదు, నరేందర్‌గౌడ్, బోళ్ల శ్రీకాంత్, కుంచాల రాంబాబు, ప్రకాష్, అమర్థ్య, యాదగిరిరాజు, సురేష్, శేఖర్, పాపిరెడ్డి కాలనీ అధ్యక్షులు శ్రీశైలం, సాహెబ్‌నగర్ వాసులు కొంగర రమేష్, కొంగర బక్షపతి, కొంగర మారయ్య, పారంద నర్సింహ్మా, పారంద లక్ష్మయ్య, పారంద పెద్ద కృష్ణ, పారంద సుధాకర్, కొంగర జంగ య్య, కొంగర భాస్కర్, కొంగర వెంకటేష్, కొంగర కృష్ణ, కొంగర శ్రీ కాంత్, పారంద సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి డా. అంజిరెడ్డిని గెలిపించుకుందాం

బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభారతీయ జనతా పార్టీ ఉమ్మడి కరీంనగర్ - ఆదిలాబాద్ - మెదక్ - నిజామాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి డా. అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మోర్థాడ్ మండలలో విస్త్రతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జరుగుతున్న ఎన్నికల సమీక్షా సమావేశంలో బిజెపి నాయకులతో కలిసి కార్పొరేటర్ పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రజల నుంచి బిజెపి కి అనూహ్య స్పందన వస్తుందని, ఓర్వలేని ప్రతి పక్షాలు సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలకు తెరలేపార ని ఈ సందర్భంగా కార్పొరేటర్ తెలిపారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఎన్ని కుట్రలు పన్నినా ఎమ్మెల్సీగా డా. అంజిరెడ్డి గెలవడం ఖాయమని ఆయన పేర్కొన్నారు.

# కల్తీ పదార్థాలు వినియోగం, నాసిరకం వంటలు మానేయండి

● నాణ్యమైన ఆహార పదార్థాలనే కస్టమర్‌లకు అందచేయాలి : డీసీ రాజు ● నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు ● ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : శుచి శుభ్రత పాటించడం లేదు...కల్తీ నూనెలతో నాసిరకం పదార్థాలు తయారీ..అవి, ప్రజల ఆరోగ్యానికి మరింత హానికరం...వినియోగదారులనుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి...ఇకనైనా మీ పద్ధతి మార్చుకోండి...లేకుంటే..రూ1000 .జరిమానా విధిస్తామని మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జి.రాజు చిరు వ్యాపారులును ఘాటుగా హెచ్చరించారు. శనివారం ఆయన మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో చిరు తినుబండారాల తయారీదారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీసీ రాజు మాట్లాడుతూ..చిరు వ్యాపారులు ముఖ్యంగా తిను బండారాలు తయారు చేసే, రోడ్డుపై అమ్మకాలు నిర్వహించు వ్యాపారులు శుచి శుభ్రత పాటించడం లేదన్నారు. కొన్ని చోట్ల వ్యాపారులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించటం లేదని తద్వారా అంటు వ్యాధులు ప్రబలే అవకాశం మెండుగా ఉందన్నారు. అదే విధంగా తాగేనీరు కలుషితంగా ఉంటుందని ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని, మీ వ్యాపార సంస్థల వద్దకు వచ్చే కస్టమర్లకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. అసలే వచ్చేది వేసవి కాలం.. ప్రజలు అధిక దాహంతో ఎక్కువ మోతాదులో నీరు తాగుతుంటారని, బోరు నీరు వాడకుండా తాగునీరు అంద చేయాలన్నారు. కలుషిత నీరు, నాసిఆహారం తినేవారికి డయేరియా వ్యాధి బారిన పడతారని తెలిపారు.అందుకు ప్రతి వ్యాపారి వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, నాణ్యమైన పదార్థాల ను మాత్రమే విక్రయించాలని కోరారు. వివిధ సెంటర్లలో చిరు వ్యాపారాలు నిర్వహించే వారు, మీ వ్యాపార సముదాయం ఎదుట 100 లీటర్ల కెపాసిటీ కల డస్ట్ బిన్ విత్ బ్లాక్ కవర్స్ తో ఉంచాలని ఆయన సూచించారు. వ్యర్థాలను చెత్తబుట్టలలో భద్రపరిచి జిహెచ్ఎంసి వారు ఏర్పాటు చేసిన స్వచ్ఛ ఆటో టిప్పర్ కు మాత్రమే అందించాలని సూచించారు. రోడ్లపైన మురుగు నీటి కాలువలలో బహిరంగ ప్రదేశాలలో చెత్తపారవేస్తే అట్టి వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని, రూ.1000/- జరిమానా కూడా విధిస్తామని ఆయన హెచ్చరిం చారు. పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ, నాణ్యత గల పదార్థా లను మాత్రమే వంటకు ఉపయోగించాలని సూచించారు. ముఖ్యంగా ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్, హోటల్స్ నిర్వాహకులు ఇకనైనా నిబంధనలు పాటించాలని, రిఫైనరీ నూనె, నాణ్య మైన ఆయిల్స్ వంటలకు ఉపయోగించాలన్నారు. కల్తీ పదా ర్థాలు, కల్తీ నూనెలో రంగులు, మసాలాలు ఇతర్రతా ఏవైనా కల్తివి వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, జైలుకు పంపడానికి కూడా వెనుకాడబోమని డీసీ హెచ్చరించారు. ప్రజలు నుంచి ఫిర్యాదు వస్తే, అట్టి వారిని వదలబోమని, జరిమానా విధిస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఫుడ్ సేఫ్టీ అధికారి జంగారెడ్డి మాట్లాడుతూ..రోడ్లకు ఇరు వైవులా చిరు వ్యాపారులు, ముఖ్యంగా టిఫిన్ సెంటర్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్, చెరుకురసం, టీఅమ్మకం దారులు శుచి శుభ్రత, పరిశుభ్రమైన తాగునీరు, నాణ్యమైన వస్తువులను మాత్రమే ఉపయోగించా లని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ప్రతి వ్యాపారి తన జుట్టుకు నెట్టు వాడాలని, గోర్లు కత్తిరించుకోవా లని, గ్లౌజులు ఉపయోగించాలని, ప్రతి వ్యాపారి లైసెన్స్ తీసు కోవాలని కోరారు. నాణ్యమైన పదార్థాలు లైసెన్స్ ట్రేడ్ లైసెన్స్, ఫుడ్ లైసెన్స్ లేని వారిపై తనిఖీలు నిర్వహించి అధిక మొత్తంలో జరిమానా విధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఉప వైద్యాధికారిణి డాక్టర్ కె.మంజుల మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, నాణ్యమైన పదార్థాలను వాడాల న్నారు. ప్రతివారు డ్రెస్ కోడ్ కూడా ఉపయో గించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాని టరి సూపర్వైజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించా లని, ట్రేడ్ లైసెన్స్ తీసుకోని వారు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసు కోవచ్చునని తెలిపారు. దళారులను నమ్మవద్దని, వ్యక్తి గతంగా కార్యాలయంలో ట్రేడ్ లైసెన్స్ విభాగం వారిని సంప్రదిస్తే, తగు నిబంధన ప్రకారం ట్రేడ్ లైసెన్స్ ఇస్తారని దళారులను నమ్మవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో చిరువ్యాపారులు పలువురు పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



నాచారం, మేజర్‌న్యూస్ : కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్‌తో కలిసి పంపిణీ చేశారు. నాచారం డివిజన్‌కు చెందిన 18 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌వీఎస్ రెడ్‌రోజ్ హైస్కూల్‌లో సైన్స్ ఫెయిర్





రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. డివిజన్ పరిధిలోని ఎస్‌పీఆర్‌హిల్స్‌లో గల ఎస్‌వీఎస్ రెడ్ రోజ్ హైస్కూల్లో విద్యార్థులు శనివారం విజ్ఞానశాస్త్ర ప్రదర్శన నిర్వహించారు. ఇందులో విద్యార్ధలు తయారు చేసిన వాతవరణంలో కాలుష్య నివారణ, వర్షపు నీటి నిల్వ, బిందు సేద్యం, మెట్రో రైల్ లాంటి పలు నమూనాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా చైర్మెన్ నీల రమేష్ కుమార్ మాట్లాడుతూ విద్యతో పాటు విజ్ఞానశాస్త్రంలో పిల్లలకు ఉన్న మేధస్సును వెలికి తీయడానికే ఈ సైన్స్ ఫెయిర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. స్కూల్‌కు వస్తున్న విద్యార్థులతో స్నేహితునిగా మెలుగుతూ వారి మంచి భవిష్యత్తుకు బాటలు వేయడమే మేము అనుసరిస్తున్న విధానం ఇందులో భాగంగా సమయానుసారం విద్యార్థులకు ఆర్థమయ్యే విధంగా చదువు పాఠాలు చెప్పడం, తరుచూ టెస్టులు నిర్వహించడం కారణంగా వారిలో ఉన్న కొరతను సరిదిద్దడానికి అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వాణశ్రీ, టీచర్లు పార్వతి, మంజుల, పెద్ద సంఖ్యలో విద్యార్థి తల్లితండ్రులు పాల్గొన్నారు.

# నిజాంపేట్‌లో సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు




కూకట్ పల్లి మేజర్ న్యూస్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శ్రీశ్రీ సేవాలాల్ మహారాజు 286 వ జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ రవీంద్ర నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి , మాజీ మంత్రి అమర్ సింగ్ తిలావత్ , ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంజారా ఆరాధ్య దైవంగా కొలిచే సేవాలాల్ మహారాజు చరిత్ర రమణీయం సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. మూగజీవులను చంపదంటూ మత్తు పానీయాలను మరిచిపోవాలి అంటూ పోరాటం చేస్తూ నాడు బ్రిటిష్ ప్రభుత్వంలో బంజారా ప్రజలపై జరుగుతున్న అరాచకాలను ఎదిరిస్తూ బంజారా జాతిని చైతన్యం పరుస్తూ సన్మార్గంలో నడిపినటువంటి సేవాలాల్ మహారాజు అని కొనియాడారు. బంజారాలో హిందూ మతాన్ని పాటించాలని అన్యమతా ప్రచారంలో ఎల్లకుండా బంజారా జాతిని వెళ్ళలా కాపాడుతూ వచ్చారని అన్నారు. దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 15వ తారీఖున సేవాలాల్ మహారాజ్ జయంతి అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు అన్నారు. కార్యక్రమంలో ప్రగతి నగర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్లా సుధీర్ రెడ్డి గారు ,తెలంగాణ రాష్ట్ర సేవల సేన అధ్యక్షులు ఆంగోత్ రాంబాబు నాయక్, ఉపాధ్యక్షులు రవి నాయక్, మాజీ కార్పొరేటర్లు కార్పొరేటర్లు, కొర్ర రాములు నాయక్, సేవలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామచంద్రనాయక్, కాంట్రాక్టర్ హర్య నాయక్, కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాయకులు అశోక్ నాయక్, గుడి పూజారి ఎస్పీ నాయక్, మహారాజ్ బంజారా దుర్గా దాస్ మహారాజ్, సేవ సంఘం కమిటీ సభ్యులు, బంజారా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య కళాశాలపై చర్యలు తీసుకోవాలి : ఏఐవైఎఫ్ డిమాండ్

## 2025-26 విద్యా సంవత్సర నోటిఫికేషన్ వెలువడకముందే ముందస్తు అడ్మిషన్లకు అడ్డుకట్టవేయాలి




హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ఇంటర్ బోర్డ్ గుర్తింపు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఇంటర్ అడ్మిషన్లు నిర్వహిస్తున్న శ్రీ చైతన్య కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ నేతలు డిమాండు చేశారు. ఈ మేరకు శనివారం అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో, తిరుమలగిరి,సుభాష్ నగర్ ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ఉన్న అడ్మిషన్లు నిర్వహిస్తున్న అనధికారిక శ్రీ చైతన్య కళాశాల ముందు ధర్నా నిర్వహించారు.అవసరమైతే సీజ్ చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాలలు అక్రమంగా 2025-26 విద్య సంవత్సర నోటిఫికేషన్ వెలువడకముందే చేపడుతున్న ముందస్తు అడ్మిషన్లకు అడ్డుకట్ట వేయాలని కోరారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు,కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర లు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాలల 2025-26 విద్య సంవత్సర నోటిఫికేషన్ విడుదల కాకముందే అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించడం సరికాదన్నారు. నిబంధనలకు అనుగుణంగా విద్యార్థులు అనుమతులు ఉన్న కళాశాలలోనే చేరాలి, కానీ , కార్పొరేట్ కళాశాలల మాయాజాలం కారణంగా విద్యార్థులు అనుమతులు మంజూరు కాని కళాశాలల్లో అడ్మిషన్లు తీసుకోవడం వలన నష్టపోతున్నారన్నారు.అడ్మిషన్ ఒక చోట... తరగతులు ఒక చోట నిర్వహిస్తూ విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఈ కార్పొరేట్ కళాశాలలు మోసం చేస్తున్నారని వారు ధ్వజమెత్తారు. అనుమతులు పొందని కళాశాలల్లో అడ్మిషన్లు పొందితే విద్యార్థులు తమ విద్యా భవిష్యత్ ను నష్ట పోయే ప్రమాదమున్నదని, కార్పొరేట్ కళాశాలలు ధన దోపిడీకి తెరలేపాయని లక్షలాది రూపాయలు ఫీజుల రూపంలో విద్యార్థులు వారి తల్లిదండ్రుల నుండి వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. అనుమతులు లేని ఐపీఎల్, ఐకాన్, నియాన్, పాస్ట్ ట్రాక్, కో స్పార్క్ లాంటి అనాధికర సెక్షన్లు అంటూ విద్యార్థులను అయోమయంలో పడేస్తున్నారని ధ్వజమెత్తారు. కార్పొరేట్ కళాశాలల్లో విద్యార్థుల ఆత్మహత్యలను అరికట్టడానికి అన్ని కళాశాలలలో మానసిక నివుణుల కమిటీలు వేసేలా బోర్డ్ ఆదేశాలు జారీ చేయాలని వారు డిమాండ్ చేశారు.తక్షణమే ఇంటర్ బోర్డ్ కార్పొరేట్ కళాశాలల ఆగడాలను ఆపాలని, లేనిపక్షంలో బోర్డ్ ఆదేశాలను భేకాతరు చేస్తున్న కార్పొరేట్ విద్యా సంస్థలపై దాడులు చేస్తామని దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి సల్మాన్ బేగ్, టి. సత్య ప్రసాద్, ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షుడు మాజీద్ అలీ ఖాన్, కళ్యాణ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిద్రండులు లేని అమ్మాయి పెళ్లి కి అండగా ఉప్పల

హయత్ నగర్, మేజర్ న్యూస్: తల్లిద్రండులు లేని అమ్మాయి పెళ్లికి ఉప్పల శ్రీనివాస్ గుప్త అండగా నిలిచారు. శనివారం హైదరాబాద్ లోని నాగోల్ లో ఉప్పల శ్రీనివాస్ గుప్త క్యాంపు కార్యాలయంలో బీరప్ప గడ్డ ఉప్పల్ కి చెందిన (పద్మశాలి) సామాజిక వర్గం శ్రీ వాణీ వివాహం కోసం వుస్తె, మెట్టెలు, చీర, గాజులు టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ , అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త ఐ వి ఎఫ్ ఫస్ట్ మహిళ ఉప్పల స్వప్న అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఫౌండేషన్ ద్వారా కుల, మత భేదాలకు అతీతంగా 8 వేల మందికి పైగా అనేక పేద, అగ్రవర్ణ పేదల అమ్మాయిల వివాహానికి వుస్తే మట్టెలు, చీర , గాజులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్



నాయకులు, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ రఘుపతి రెడ్డి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎన్.రెడ్డికి అభినందనలు

రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్....జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యునిగా ఎన్నికైన రహ్మత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ సీఎన్.రెడ్డికి పెద్ద సంఖ్యలో అభినందనలు అందుతున్నాయి. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ నేతలు, పెద్ద సంఖ్యలో డివిజన్ ప్రజలు శనివారం కార్పొరేటర్ కార్యాలయంలో సీఎన్.రెడ్డికి పూల మాలలు వేసి శాలువాలతో సత్కరించి తమ సంతోషాన్ని వ్యక్త పరిచారు. ఈ సందర్భంగా సీఎన్.రెడ్డి మాట్లాడుతూ కార్పొరేటర్‌గా ఎన్నికైన నాటి నుండి డివిజన్ అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తు ముందుకు సాగుతున్నాను. సంబంధిత శాఖ అధికారుల సహకారంతో ఎక్కువ శాతం మౌలిక వసతుల



సమస్యలకు పరిష్కారం చూపామని తెలుపుతూ ఇలానే ఎప్పటికి ప్రజల అండ, నాయకుల సహకారంతో డివిజన్ అభివృద్ధికి కృషి చేయడమే నా సంకల్పం అని సీఎన్.రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కులగణన సర్వే చారిత్రాత్మకమైనది

## డా. కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్:ప్రజా ప్రభుత్వం చేసినటువంటి కుల గణన సర్వే నూటికి నూరు శాతం కరెక్ట్ అని ఈ సర్వే ద్వారా తెలంగాణ రాష్ట్రం భారత దేశంలో రోల్ మోడల్ గా నిలుస్తుందని,చరిత్ర వుటలలో నిలిచిపోతుందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి,సనత్ నగర్ నియోజకవర్గం ఇంచార్జి డా.కోట నీలిమ అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కులగణన సర్వే ద్వారా తెలంగాణ రాష్ట్ర చరిత్రలో బీసీలకు అరుదైన గౌరవం దక్కిందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా పారదర్శకంగా సర్వే చేయించారని,బీసీలను అన్ని రంగాలలో అభివృాఎద్ధి చేయాలనే లక్ష్యం తోనే సర్వే నిర్వహించడం జరిగిందన్నారు.ప్రతిపక్షాలు కులగ ణన సర్వే పై దుష్ప్రచారం చేస్తున్నాయని,వారి మాటలు ప్రజలు నమ్మొద్దని అన్నారు.దేశవ్యాప్తంగా కులగనన చేయాల్సి వస్తుందని భయంతోనే బిజెపి సర్వేను తప్పుపడుతుందని విమర్శించారు.ఈ సర్వే చారిత్రాత్మకమైనదని సమర్థవంతంగా పారదర్శకంగా నిర్వహించామని అన్నారు.ఈ చారిత్రాత్మక గౌరవం సీఎం రేవంత్ రెడ్డి,పిసిసి అధ్యక్షులు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ లకు దక్కుతుందని చెప్పారు.

# మనోహరంగా లక్ష్య కూచిపూడి అరంగేట్రం



ముషీరాబాద్/ రవీంద్రభారతి మేజర్ న్యూస్ :సంపూర్ణ ప్రత్యక్ష ఆర్కెస్ట్రాతో లక్ష్య రాచపలు కూచిపూడి రంగప్రవేశం నయన మనోహరంగా కనుల పండువగా జరిగింది. చక్కని హావ భావ లయ విన్యాసాలతో చూడముచ్చటగా ఆయా అంశాలను నర్తించి హర్షధ్వానాలు ఆశీస్సులు అందుకుంది. శనివారం రవీంద్రభారతిలో త్రిష్ణ కూచిపూడి డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో తెలంగాణ సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలు, ప్రముఖ నాట్యగురు డా. అలేఖ్య వుంజాల శిష్యురాలు లక్ష్య రాచపలు కూచిపూడి అరంగేట్రం వైభవంగా జరిగింది. ఇండోర్ లో స్పేస్ ఇంజనీరింగ్ లో ఎంటెక్ చదువుతున్న లక్ష్య ఎంతో చురుగ్గా నాట్య పరిణత ప్రదర్శించి అభినందనలు అందుకుంది. మహా గణపతిని స్మరిస్తూ ప్రదర్శనకు శుభారంభం పలికి మంగళంపల్లి బాలమురళి కృాఎష్ణ సృాఎజన అమ్మా ఆనంద దాయనితో ప్రేక్షకులను కట్టిపడేసింది. కాంభోజీ, భైరవి రాగాలలో సిద్దేంద్ర యోగి మాస్టర్ పీస్ భామా కలాపం ప్రవేశ దరువు లో లక్ష్య చూపించిన అభినయంతో కరతాళధ్వనులు మార్మోగాయి. త్యాగరాజా వారి సింగారించుకుని వెడలిరే, చూడరే చెలులారా, భక్త రామదాసు తక్కువేమి మనకు కీర్తనలకు లక్ష్య అంగికాభినయ లయ నాట్య విన్యాసాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మంగళంపల్లి వారి బృాఎందావని తిల్లానాతో తన రంగప్రవేశానికి ఘనమైన ముగింపునిచ్చింది. ప్రతి అంశం చూడముచ్చటగా అనుభవం వున్న నర్తకిగా ప్రదర్శించిందని ఢిల్లీ నుంచి విచ్చేసిన కేంద్ర సంగీత నాటక అకాడమి అవార్డు గ్రహీత పద్మశ్రీ ప్రతిభ ప్రహ్లాద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ డా. జె. గీతారెడ్డి తదితరులు పాల్గొన్నారు. నట్టువాంగం, నృాఎత్య రూపకల్పన నాట్య గురు డా.అలేఖ్య వుంజాల చేయగా, కనకం చందర్ రావు గాత్రంతో రక్తి కట్టించారు. మృా ఎదంగంతో వినోద్ కుమార్, వయొలిన్ తో కె. సాయి కుమార్, వేణువుతో విబీఎస్ మురళి, వీణతో సాయి ప్రసాద్, పెర్కాషన్స్ తో డా. శ్రీకాంత్, నాదస్వరం మల్లికార్జున్, తవిల్ నరేంద్ర కుమార్ వాద్య సహకారం లక్ష్య అరంగేట్రానికి సంపూర్ణత చేకూరింది. సుదర్శన్ ఆహార్యం, బసవరాజు రంగోద్దీపనం, వాచస్పతి మురళీకృాఎష్ణ వ్యాఖ్యానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. లక్ష్య తన తల్లిదండ్రులు ప్రొఫెసర్ ఇ. సుధారాణి, ఆర్. రవికుమార్ లతో కలసి గురు పూజ సమర్పించి కృాఎతజ్ఞతలు చాటుకుంది.

# ఢిల్లీ సీఎం రేఖ గుప్తాకు అభినందనలు

● తెలిపిన డాక్టర్ నరేష్ కొరడాల ● క్రమశిక్షణ, పరిపాలనాదక్షత రేఖ గుప్తా సొంతం ● బిజెపి పాలనలో ఢిల్లీ రూపురేఖలు మారుతాయి ● విద్యార్థి రాజకీయాల్లో చురుకైన పాత్ర ● ఆర్ఎస్ఎస్‌లో గుర్తింపు గల నేత ● ఢిల్లీ సీఎం గా రేఖ గుప్తాను ప్రకటించిన అధిష్టానానికి ధన్యవాదములు ● బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ నరేష్ కొరడాల



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: దేశ రాజధాని ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖ గుప్తా నియమితులు కావడం అభినందనీయమని బిజెపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ నరేష్ కొరడాల అన్నారు. రేఖ గుప్త మంత్రివర్గంలో మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మ, కపిల్ మిశ్రా, ఆశిష్ సూద్, మంజీందర్ సింగ్ సిర్సా, పంకజ్ కుమార్ సింగ్, రవీందర్ ఇంద్రజ్ లకు సైతం అభినందనలు తెలిపారు. దేశ రాజధాని ఢిల్లీలో ఎట్టకేలకు 27 ఏళ్ల తర్వాత బీజేపీ ప్రభుత్వం తిరిగి కొలువుదీరిందని ఇది అభినందించదగ్గ విషయం అన్నారు. విద్యార్థి నాయకురాలి నుండి అనుభవజ్ఞురాలైన రాజకీయ నాయకురాలిగా రేఖ గుప్తా ప్రయాణం ప్రజా సేవ పట్ల ఆమెకున్న నిబద్ధతను ప్రదర్శిస్తుంది. ఉత్తర ఢిల్లీ మాజీ మేయర్ మరియు బిజెపి కీలక వ్యూహకర్త అయిన ఆమె 2025లో నిర్ణయాత్మక విజయాన్ని సాధించింది. పాలన, మహిళా సాధికారత మరియు విద్యపై ఆమె దృష్టి సారించి, ఢిల్లీ రాజకీయ దృశ్యాన్ని రూపొందించే బలమైన నాయకురాలిగా ఆమె ఉద్భవించిందన్నారు. తన కళాశాల విద్యార్థి రాజకీయాల్లో చురుకుగా పాల్గొనడంతో ఆమె రాజకీయ జీవితం ప్రారంభమైంది. 1996–1997లో ఆమె ఢిల్లీ విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘం (డి యు ఎస్ యు) అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారని, అక్కడ ఆమె విద్యార్థుల సంక్షేమం యువత సాధికారతపై దృష్టి సారించిందన్నారు. ప్రజా సేవ పట్ల ఆమెకున్న దీర్ఘకాల నిబద్ధతకు ఇది నాంది అని పేర్కొన్నారు. విద్యార్థి రాజకీయాల్లో సైతం తనదైన ముద్ర వేసుకున్నారని అన్నారు. ఆమె 2007 లో ఉత్తరి పితంపుర (వార్డ్ 54) నుండి కౌన్సిలర్గా ఎన్నికయ్యారని అన్నారు. 2012లో తిరిగి ఎన్నికయ్యారనీ, కౌన్సిలర్గా పనిచేయడం వల్ల ఆమె స్థానిక సమస్యలను పరిష్కరించి, సమాజ అభివృద్ధి కార్యకలాపాలను అమలు చేయగలిగారన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్త బిజెపిలో వివిధ కీలక పాత్రల్లో ఉన్నారని తెలిపారు. ఆమె బిజెపి ఢిల్లీ రాష్ట్ర విభాగానికి ప్రధాన కార్యదర్శిగా ఉన్నారని, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా కొనసాగుతున్నారన్నారు. అదేవిధంగా మహిళా సాధికారత మరియు సామాజిక కారణాలతో వ్యవహరించే బిజెపి మహిళా మోర్చాతో ఆమె చురుకుగా పనిచేశారు. తాజా 2025 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో , ఆమె షాలిమార్ బాగ్ స్థానం నుండి ఆప్ అభ్యర్థి వందన కుమారిని 29,595 ఓట్ల మెజారిటీతో ఓడించిందన్నారు. ఉత్తర ఢిల్లీలో మేయర్గా గతంలో అనుభవం ఉన్న గుప్తా, ముఖ్యమంత్రి పదవికి తన అభ్యర్థిత్వాన్ని మెరుగుపరుచుకోవడానికి అపారమైన పరిపాలనా నైపుణ్యాన్ని కలిగి ఉన్నారన్నారు. ఆమె తన ఉద్యోగ సంవత్సరాల్లో సమాజ అభివృద్ధి, మహిళా సాధికారత విద్యా సంస్కరణల పట్ల నిబద్ధతను కలిగి పని చేశారని, ప్రజలకు సేవలు అందించడంలో ముఖ్యమైన పాత్ర పోషించిందని డాక్టర్ నరేష్ కొరడాల అన్నారు.

## దేశంలోనే అన్ని విడిభాగాలు తయారు చేసుకుంటేనే ఇంజనీరింగ్ రంగానికి పురోగతి. : డా. సి.వి.ఎస్.కిరణ్

● విడిభాగాల కోసం ఇతరులపై ఆధారపడితే ఆత్మస్థైర్యం దెబ్బతింటుంది. ● పారిశ్రామికరంగానికీ, విద్యారంగానికీ మధ్య తేడాను అధిగమిస్తేనే పురోగతి ● విద్యార్థులను పర్యావరణ స్పృహతో భవిష్యత్తుకు సన్నద్ధం చేస్తున్నాం ● విజ్ఞానజ్యోతి కళాశాలలో ఘనంగా కన్వర్జెన్స్ 2కె25 వార్షిక సాంకేతికోత్సవం ● రెండు రోజుల్లో 18 కార్యశాలలు, వివిధ పోటీలు, పరిశోధనా పత్ర సమర్పణలు






నిజాంపేట్ మెజర్ న్యూస్ : భారతదేశంలో ఇంజినీరింగ్ రంగంలో పురోగతి ఉన్నా కొన్ని విడిభాగాల కోసం ఇతర దేశాల మీద ఆధారపడక తప్పని పరిస్థితి ఉంటే ఆత్మనిర్భరత సాధించలేమని స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థలోని మెటీరియల్స్ అండ్ స్ట్రాటెజిక్ ఇనిషియేటివ్స్ విభాగ ఉపాధ్యక్షులు డా.సి.వి.ఎస్. కిరణ్ అన్నారు. శనివారం ప్రగతినగర్ విఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించ తలపెట్టిన కన్వర్జెన్స్ 2కె25 వార్షిక సాంకేతికోత్సవ ప్రారంభోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్పత్తి రంగ సమగ్రాభివృద్ధి తయారీకి సంబంధించిన పద్ధతులు, ముడిసరుకులు, విడిభాగాలు అన్నీ భారతదేశంలోనే తయారు చేసుకుంటేనే ఈ రంగంలో పరిపూర్ణత సాధ్యమన్నారు. దేశ సాంకేతిక స్వయంసమృద్ధికి ఇది ఎంతో అవశ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. నేటి తరం యువత ఉత్పత్తి రంగంలోకి అడుగిడే ఈ సమయంలో డిజిటల్ మాన్యుఫాక్చరింగ్, అడిటివ్ మాన్యుఫాక్చరింగ్, సర్క్యులర్ మాన్యుఫాక్చరింగ్ ల తో సహా స్పేస్ మాన్యుఫాక్చరింగ్ మీద కూడా మెకానికల్ ఇంజినీరింగ్, ఇన్స్ట్రుమెంటేషన్ ఇంజినీరింగ్ వంటి రంగాలకు పెద్దపీట వేయాల్సిన అవసరం ఉందన్నారు. విఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలు లాంటి ప్రముఖ విద్యాసంస్థలు, విద్యార్థులు దృష్టి సారించవలసిన అవసరముందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. పారిశ్రామికరంగానికీ, విద్యారంగానికీ మధ్య ఉన్న తేడా ను తగ్గించే చర్యలు, విధానాలతో మాత్రమే చైనా వంటి దేశాలతో పోటీపడే స్థాయిని అందుకోగలమన్నారు. శాస్త్రసాంకేతిక రంగాల అభివృద్ధికి కళారంగం కూడా చేతులు కలపాలని ఆయన అభిప్రాయపడ్డారు. అనంతరం విజ్ఞానజ్యోతి ప్రధాన కార్యదర్శి కోడె దుర్గాప్రసాద్ మాట్లాడుతూ డా. శుభానందరావు నిరంతరం పరిశోధనాభివృద్ధిని, సంస్థ సాంకేతికాభివృద్ధి గురించి ఆలోచించేవారని, కన్వర్జెన్స్ పేరిట జరుగుతున్న సాంకేతికోత్సవం సందర్భంగా కళాశాలలోని విద్యార్థులు, అధ్యాపకులు ఆయన దార్శనికత నుంచి ప్రేరణ పొందాలని అన్నారు. అనంతరం విజ్ఞానజ్యోతి సంస్థ పూర్వఅధ్యక్షులు, డా. డి.ఎన్. రావు మాట్లాడుతూ మార్పు నిరంతర ప్రక్రియ మాత్రమే కాదని, శరవేగంగా జరుగుతున్న మార్పుని విజ్ఞానజ్యోతి గుర్తించటమే కాక తదనుగుణంగా తమ విద్యార్థులని పర్యావరణ స్పృహతో భవిష్యత్తుకు సన్నద్ధం చేస్తున్నదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి పురోగతి డీన్ ఆచార్య డా వై. పద్మశాయి మాట్లాడుతూ ఈ రెండు రోజుల్లో 18 కార్యశాలలు, వివిధ పోటీలు, పరిశోధనాపత్ర సమర్పణ, హ్యాకథాన్లతో సహ సామాజికస్పృహతో కళాశాలలోని ఎన్ఎస్ఎస్, విఎస్ఆర్ స్టూడెంట్ ఫోర్స్, విజ్ఞానజ్యోతి సాహితీవనం సంయుక్తంగా సారథి పేరిట జరగున్న కార్యక్రమాలకి కన్వర్జెన్స్ 2కె25లో వేదిక కానుందన్నారు. తమ కళాశాల నుంచే కాక నగరంలోని పలు కళాశాలల విద్యార్థులతో కలిపి సుమారు 1500 మంది విద్యార్థులు ఈ వేడుకలో పాల్గొనున్నట్లు ఆయన తెలిపారు. కళాశాల ప్రధానాధ్యక్షులు ఆచార్య డా. సి. డి. నాయుడు, సంచాలకులు డా బి. చెన్నకేశవరావు, విజ్ఞానజ్యోతి సభ్యులు కె. హరిశ్చంద్రప్రసాద్ లు మాట్లాడుతూ సాంకేతికోత్సవంలోని వివిధ కార్యక్రమాల ద్వారా వ్యక్తిగతంగానూ, శాస్త్రవిజ్ఞానంలోనూ అభివృద్ధి సాధించే విధంగా విద్యార్థులు క్రియాశీలంగా పాల్గొనాలని పిలువునిచ్చారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలో కళాశాలలోని నృత్య తరంగ్ విద్యార్థి కూటమి సభ్యులు శాస్త్రీయ నృత్యప్రదర్శనతో ఆహూతులకు స్వాగతం పలికారు. ఈ వేడుకల్లో భారీ ఎత్తున విద్యార్థుల విద్యార్థులు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వాహనాల ట్రేడర్స్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన నగర ట్రాఫిక్ అదనపు సి.పి. పి. విశ్వ ప్రసాద్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బషీర్‌బాగ్‌లోని పాత పోలీస్ కమీషరేట్‌లోని సి.సి.ఎస్.కాన్ఫరెన్స్‌హాల్‌లో శనివారం ఉదయం నగర ట్రాఫిక్ అదనపు కమీషనర్ పి. విశ్వ ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ట్రాఫిక్ ఆవేర్‌నెస్ కార్యక్రమం జరిగింది. ఈ ఆవేర్‌నెస్ కార్యక్రమంలో ప్రధానంగా కార్ షాప్స్,నెంబర్ ప్లేట్ మేకర్స్,వెహికల్ ఆల్టరేషన వర్క్స్ యాజమాన్యాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర అదనపు సి.సి. ట్రాఫిక్ పి. విశ్వ ప్రసాద్ మాట్లాడుతూ ఫిక్సింగ్ ఆఫ్ బ్లాక్ ఫిల్మ్స్,సైరన్,మ్యూజికల్, మల్టీ టోన హార్న్,మాడిఫైయిడ్ సైలెన్సర్,నెంబర్ ప్లేట్స్,వెహికల్ అల్‌టెరేషన్ అండ్ మోడిఫికేషన్‌ల విషయంలో ఇష్టానుసారంగ్యా,చట్ట వ్యతిరేకంగా వ్యవహారించవద్దని, అలా వ్యవహారించేవారిమీద కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వాహనాదారులుకూడ డ్రైవింగ్ చేసేటప్పుడు, పాదాచారులకు,ఇతరులకు ఇబ్బందికలిగేవిధంగా, అధిక శబ్దంతో వాహనాలను నడిపితే,వారి వాహనాలను సీజ్ చేస్తామన్నారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ డి.సి.పి. -1 బి.కె.రాహుల్ హెగ్డే,ట్రాఫిక్-2 డి.సి.పి. ఎన్. ఆశోక్‌కుమార్, అదనపు డి.సి.పి.లు, ఏ.సి.పి.లు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లతోపాటు 250 వరకు దుకాణాల యాజమానులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ఉల్లాసంగా..

### ఘనంగా గాబ్రియల్ గ్రామర్ హైస్కూల్ అనివర్సరీ వేడుకలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: విద్యార్థుల ఆటపాటలతో ఉత్సాహంగా ఉల్లాసంగా శ్రీ గాబ్రియల్ గ్రామర్ హై స్కూల్ ఐదవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం స్థానికంగా ఉన్న ప్రత్యేక గ్రౌండ్లో స్కూల్ కరస్పాండెంట్ సింగిరెడ్డి మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా హయత్ నగర్ సీఐ నాగరాజు గౌడ్ హాజరై జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు విద్యపై పలు సూచనలు చేశారు. స్కూల్ చదువులో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో స్థానిక నాయకులు పారంద రమేష్, ఏఎస్ఐ కృష్ణ, స్కూల్ టీచర్లు శ్రీధర్ రెడ్డి, శిరీషా రెడ్డి, సంధ్యారెడ్డి, పార్వతి, ప్రసన్న తదితరులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

